

2లో...

సాంప్రదాయంగా ఎదుర్కోలు

# మహోత్సవం

సింహ వాహన సేవలో

స్వామివారిని ఘనంగా

ఊరేగింపు

నేడు శ్రీ స్వామిఅమ్మవార్ల తిరు

కళ్యాణ మహోత్సవం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 31, జనవరి 2026 | 16 పేజీలు






# పోటా పోటీగా.. నామినేషన్లు





ముగిసిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ

నేడు నామినేషన్ల పరిశీలన

మున్సిపాలిటీలలో వేడెక్కిన రాజకీయం

నల్లగొండ జిల్లాలో 162, సూర్యాపేట జిల్లాలో 141 వార్డులు

ప్రచారానికి సిద్ధమవుతున్న వివిధ పార్టీల అభ్యర్థులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ముగిసింది. ఈనెల 28న నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. చివరి రోజు వివిధ పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. సాయంత్రం ఐదు గంటలలోపు నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లోకి వెళ్లిన అభ్యర్థులు కేంద్రాల్లోనే ఉండి నామినేషన్లు వేశారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి, సిపిఎం, సిపిఐ తదితర పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. నల్లగొండ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 162 వార్డులకు పోటాపోటీగా నామినేషన్లు వేశారు.

నల్లగొండ జిల్లాలోని చండూరు మున్సిపాలిటీలో 117 నామినేషన్లు దాఖలు చేశారు. చిట్యాల మున్సిపాలిటీలో 106 నామినేషన్లు దాఖలు చేశారు. హాలియా మున్సిపాలిటీలో 135 నామినేషన్లు దాఖలు చేశారు. దేవరకొండ మున్సిపాలిటీలో 254 నామినేషన్లు దాఖలు అయ్యాయి. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో

2 లో..





2 లో..

# తెగని టికెట్ల.. పంచాయితీ

ముగిసిన నామినేషన్ల ఘట్టం

పోటీపడి నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థులు

సగం మందితో జాబితాలు ప్రకటన

అభ్యర్థుల ఖరారు తర్వాతే బీఫాంలు

కొలిక్కిరాని కాంగ్రెస్ ,సిపిఐ దోస్తీ

కొన్ని మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్, సీపీఎం మధ్య కుదిరిన సయోధ్య

ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేతలు

గెలుపు వ్యూహాలను రచిస్తున్న అగ్ర నేతలు

యాదాద్రిలో వేడెక్కిన మున్సిపల్ ఎన్నికల రాజకీయం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసినప్పటికీ టికెట్లపై పంచాయతీ మాత్రం ఇంకా తెగలేదు. పోటీ పడి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో ప్రధాన పార్టీల్లో అయోమయ వాతావరణం నెలకొంది. నామినేషన్ల స్వీకరణ ముగిసినా, అభ్యర్థుల ఖరారు ప్రక్రియ పూర్తి కాకపోవడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. కొన్ని మున్సిపాలిటీలకు సంబంధించి పార్టీల్లో సగం మందితోనే జాబితాలను ప్రకటించడం గమనార్హం. అభ్యర్థుల తుది ఖరారు అనంతరమే బీఫాంలు



2 లో..

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అనువైన కేంద్రాన్ని చూడాలి

కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 30

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఒకే చోట చేపట్టే విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండాలని ,ప్రతి మున్సిపాలిటీకి ఒక కౌంటింగ్ హాల్ తో పాటు, స్ట్రాంగ్ రూమ్, సీలింగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఉండాలని, ఆ విధంగా అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రాలను చూడాలని చెప్పారు. ఆర్జాల బావి ఎస్

# పోటా పోటీగా నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి..)

90 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కోదాడ మున్సిపాలిటీలో 333 నామినేషన్లు దాఖలు చేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో 160 నామినేషన్లు దాఖలు అయ్యాయి.నేడు నామినేషన్లను అధికారులు పరిశీలించనున్నారు. అభ్యర్థిత్వాలు ఖరారైన వారు ఇక నేటి నుండి ప్రచార పర్వంలోకి అడుగుపెట్టనున్నారు. పార్టీల అధిష్టానాల వద్ద గ్రీన్ సిగ్నల్ తీసుకొని నామినేషన్లు వేసిన వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు. ఫిబ్రవరి 3న ఉపసంహారణ అనంతరం గుర్తులను కేటాయించనున్నారు. ప్రచారానికి కేవలము ఆరు రోజులు మాత్రమే సమయం ఇచ్చారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుంది. ఈ నేపద్యంలో నామినేషన్లు దాఖలు చేసి తమ అభ్యర్థిత్వం ఖరారైంది అనుకున్నవారు ఇక ప్రచారాన్ని వేగవంతం చేయనున్నారు. రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. పలు పార్టీల నుండి కార్యకర్తలు అధికార పార్టీలోకి వస్తున్నారు. పార్టీ కండువాలను కప్పి వారిని స్వాగతిస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎన్నికల్లో ఆధిక్యతను చాటుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఇది ఇలా ఉండగా పోలీసులు, అధికార యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేసేందుకు గాను చెక్ పోస్ట్ ల వద్ద కూడా తనిఖీలు విస్తృతం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు కూడా తనిఖీలు చేస్తున్నారు. అభ్యర్థులు ప్రచార ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇది ఇలా ఉండగా అభ్యర్థిత్వాలు ఖరారు కానీ వారు పార్టీ అధిష్టానాల చుట్టూ తిరుగుతున్నారు. పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

పలువురి మద్దతు కూడగట్టుకుంటున్నారు. నామినేషన్లు దాఖలు చేసి ఉపసంహరణ నాటికి అధిష్టానాలు సూచించే నిర్ణయానికి కట్టుబడి ఉండేందుకు నిర్ణయించారు. మరి కొందరు వచ్చిన అవకాశం వదులుకోవడం మంచిది కాదనుకొని స్వతంత్ర అభ్యర్థిగా నైనా రంగంలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. గెలిచిన తర్వాత రాజకీయ సమీకరణల ప్రకారము నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో నామినేషన్లు మాత్రం భారీగానే దాఖలు చేశారు. ఉపసంహరణ నాటికి ఎంతమంది రంగంలో ఉంటారు అనేది రాజకీయ పరిశీలకులు వేచి చూస్తున్నారు.

# తెగని టికెట్ల పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి..)

ఇవ్వనున్నట్టు పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఆశావాహుల్లో ఆందోళన మరింత పెరిగింది.ముఖ్యంగా కాంగ్రెస్–సీపీఐ మధ్య దోస్తీ ఇంకా కొలిక్కి రాకపోవడం రాజకీయ చర్చకు దారితీస్తోంది. సీట్ల సర్దుబాటుపై స్పష్టత లేకపోవడంతో ఇరు పార్టీల నేతలు భిన్న స్వరాలు వినిపిస్తున్నారు. మరోవైపు కొన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్–సీపీఎం మధ్య సయోధ్యం కుదరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గెలుపే లక్ష ్యంగా అగ్ర నేతలు వ్యూహ రచనలో బిజీగా ఉన్నారు. సామాజిక సమీకరణలు, స్థానిక అంశాలు, అభ్యర్థుల బలాబలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.మొత్తానికి, నామినేషన్ల ఘట్టం ముగిసినా టికెట్ల పంచాయతీ మాత్రం ఇంకా రాజకీయాలను ఉడికిస్తోంది. రానున్న రోజుల్లో అభ్యర్థుల ఖరారు, పొత్తుల స్పష్టతతో ఎన్నికల సమరం మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**నామినేషన్లలో పోటీ పర్వం....**

జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో ఒకే వార్డు, ఒకే స్థానానికి ముగ్గురు నలుగురు వరకు నామినేషన్లు దాఖలు చేయడం పార్టీ నాయకత్వాలకు పెద్ద సవాల్‌గా మారింది. ముఖ్యంగా అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల్లో స్థానిక నేతల మధ్య ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపిస్తోంది. ఎవరి బలం ఎంతన్నది తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది.

**సగం జాబితాలతోనే అభ్యర్థుల ప్రకటన ...**

కొన్ని మున్సిపాలిటీలకు సంబంధించి పార్టీల్లో సగం అభ్యర్థుల జాబితాలను మాత్రమే ప్రకటించడం వెనుక వ్యూహాత్మక ఆలోచన ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కీలక సీట్లను చివరి నిమిషం వరకు నిలిపి ఉంచడం ద్వారా అసంతృప్తులను కట్టడి చేయాలన్నది పార్టీ పెద్దల ఉద్దేశమని సమాచారం.

**బీఫాంల కోసం ఆశావాహుల లాబీయింగ్..**

అభ్యర్థుల ఖరారే తర్వాతే బీఫాంలు ఇస్తామని పార్టీలు స్పష్టం చేయడంతో ఆశావాహులు జిల్లా, రాష్ట్ర స్థాయి నేతల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు నేతలు తమ అనుచర బలాన్ని ప్రదర్శిస్తూ ఒత్తిడి పెంచుతుండగా, మరికొందరు రెబెల్ అభ్యర్థులుగా బరిలో దిగుతామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.కొలిక్కిరానికాంగ్రెస్ ,సీపీఐ పొత్తులం..కాంగ్రెస్ ,సీపీఐ మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాకపోవడం రాజకీయంగా కీలకంగా మారింది. కొన్ని మున్సిపాలిటీల్లో సీట్ల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో విడిగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఓటు చీలికకు దారితీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**బీఆర్ఎస్ ,సీపీఎం మధ్య కుదిరిన సయోధ్యం ..,**

కొన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ,సీపీఎం మధ్య సయోధ్యం కుదరడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. పరస్పర అవగాహనతో బలమైన అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రత్యర్థులపై పైచేయి సాధించాలన్నదే ఈ వ్యూహం వెనుక ఉన్న ఉద్దేశమని సమాచారం.ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలుయాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ మున్సిపల్ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గత ఎన్నికల ఫలితాలు, స్థానిక అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వంపై ఉన్న అభిప్రాయాలు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి.

**గెలుపు వ్యూహాల్లో అగ్ర నేతలు...**

జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి అగ్ర నేతలు ఎన్నికల వ్యూహ రచనలో బిజీగా ఉన్నారు. సామాజిక సమీకరణలు, మహిళా ఓటర్ల ప్రభావం, యువత ఓటింగ్ శాతం, స్థానిక అసంతృప్తులను ఎలా అనుకూలంగా మలచుకోవాలన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.మొత్తానికి, నామినేషన్ల ఘట్టం ముగిసినా టికెట్ల పంచాయతీ ఇంకా రాజకీయాలను మరిగిస్తోంది. అభ్యర్థుల ఖరారు, పొత్తులపై తుది స్పష్టత వస్తేనే యాదాద్రి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల అసలు సమరం మొదలయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

# మహాత్మా గాంధీ స్ఫూర్తితో కుష్ఠువ్యాధిని నిర్మూలిద్దాం

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం వైద్య విభాగం,జనవరి30(ప్రభాతవార్త)

మహాత్మా గాంధీ స్ఫూర్తితో కుష్ఠువ్యాధి ని నిర్మూలిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీకి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుష్ఠువ్యాధి నిర్మూలనలో మహాత్మా గాంధీ స్ఫూర్తిని సామాజికంగా మనం కొనసాగించాలని, స్వాతంత్రానికి పూర్వమే కుష్ఠువ్యాధి యొక్క తీవ్రతను అర్థం చేసుకొని, ఈ భయంకరమైన సామాజిక రుగ్మత నుండి కుష్ఠువ్యాధి గ్రస్తులను కాపడి, వారికి ప్రేమ, ఆత్మీయత అందించారని, వారి రోగాన్ని నయం చేయడానికి స్వయంగా ముందుకు వచ్చి సబర్మతి ఆశ్రమంలోనే సదుపాయాలు కల్పించి వారిని పట్టుకొని, వారి కాళ్లకు, చేతులకు స్వయంగా కట్లుకట్టి సేవలుచేశారని, కాబట్టి మనం మహాత్మా గాంధీగారు ఇచ్చిన స్ఫూర్తితో కుష్ఠువ్యాధిగ్రస్తులను ప్రేమ, కరుణ, ఆత్మీయతతో వైద్య సేవలు అందించి కుష్ఠువ్యాధిని నిర్మూలిస్తానని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. కుష్ఠువ్యాధిని ముందుగా గుర్తించడం వల్ల వంద శాతం నయం చేయవచ్చని, ఇప్పుడు మంచి మందులను ఉచితంగా అందిస్తున్నామని, జిల్లాలో స్పర్శ్ ప్రోగ్రాంను ఎ.ఎన్.ఎం.లు,ఆశ కార్యకర్తలు ఇంటింటికి సర్వే చేసి, కొత్త కేసులను గుర్తించి, డాక్టర్ల ద్వారా వెంటనే ట్రీట్మెంట్ మొదలుపెట్టాలని, కుష్ఠురహిత సమాజంను , జిల్లాను , దేశాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లాలో 22 కొత్త కేసులను గుర్తించి చికిత్స మొదలు పెట్టామని, కుష్ఠువ్యాధి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఆక్షన్ ప్లాన్ ప్రకారం కుష్ఠువ్యాధి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు. డిసెంబర్ నెలలో జిల్లాలో ఎల్.సి.డి.సి. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి 14,19408 మందిని కవర్ చేశామని, మిగిలిన 1,26, 696 మందిని ఈ స్పర్శ్ ( స్లాక్ ) పక్షోత్స వాల్లో పూర్తిగా కవర్ చేస్తామని, లెప్రసీ అంతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పంతం అని, కుష్ఠువ్యాధి "మైకో బ్యాక్టీరియం లెప్రెఖి అనే బ్యాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి. కుష్టువ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుంది.చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి (ఇంక్యుబేషన్ కాలం) సగటున 3 సంవత్సరముల వరకు పడుతుంది. కుష్ఠువ్యాధి ఎవరికైనా రావచ్చును. దీనికి వయస్సు, లింగబేధం లేదు.



# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)

డబ్ల్యు సి గోదాం తో పాటు ,ఇంకా ఏవైనా అనువైన భవనాలలో ఓట్ల లెక్కింపుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపుకు అనువైన విధంగా హాల్స్, పోటీ చేసిన అభ్యర్థులు,ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేలా రవాణా సదుపాయం అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,ఎస్ బ్ల్యుసి రీజనల్ మేనేజర్ వీరమల్లు, మేనేజర్ మురళి ,మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సాంప్రదాయంగా ఎదుర్కోలు మహోత్సవం

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పాతగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు మూడవ రోజున శుక్రవారం సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం శ్రీ స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం అశ్వవాహన సేవలో శ్రీ స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని మంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవారలను సుందరంగా అలంకరించి, అశ్వవాహన రథాలపై గవించి మేళతాళాల మధ్య ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు, ఇతర అర్చక బృందం, అజ్ఞాచార్యులు, పారాయణీకులు పాల్గొని శాస్త్రోక్త కర్మకాండను నిర్వహించారు. అంతకుముందు ఉదయం మూలమంత్ర మూర్తికి ప్రత్యేక మంత్రానుష్ఠానాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం భవనం కార్యక్రమం అనంతరం స్వామి అమ్మవారలను అలంకరించి సింహ వాహన సేవలో భక్తుల మధ్య ఘనంగా ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జె. భవానీ శంకర్, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఉప కార్యనిర్వహణ అధికారి దోర్బల భాస్కర శర్మ, పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సాయంత్రం మల్లాపురం శ్రీ రామభక్త భజన మండలి, యాదాద్రి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి మహిళా మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించగా, హైదరాబాద్ రాధా నృత్య కళా నిలయం వారిచే కూచిపూడి, సిరి కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.సింహ వాహన సేవ, అశ్వవాహన సేవల ప్రత్యేకతలను ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు భక్తులకు వివరించారు. శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజం ,సవాలుగా మారుతున్న అపోహలు

### ' 'కుష్ఠు నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30** కామినేని వైద్య విజ్ఞాన సంస్థ, నల్గొండ లోని చర్మరోగ విభాగం ఆధ్వర్యంలో కుష్ఠు (లెప్రసీ) నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలో గుర్తింపు మరియు సమయానికి చికిత్స యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కుష్ఠు వ్యాధి రహిత సమాజం కావాలి",'అంగవైకల్యం నిర్మూలించచ్చు" అని వైద్యులు చెప్పారు . నర్సింగ్ విభాగం సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్మరోగ నిపుణులు మాట్లాడుతూ, కుష్ఠు పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, ఉచితంగా అందుబాటులో ఉన్న మల్టీ డ్రగ్ థెరపీ (ఎండీటి) ద్వారా సంపూర్ణంగా నయం అవుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత అవసరం లేదని, సమాజం వారిని స్వీకరించాల్సిన అవసరం ఉందని ముఖ్య అతిథి డాక్టర్ లూథర్ సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఉచిత చర్మ పరీక్షలు, కౌన్సెలింగ్, అవగాహన పోస్టర్లు, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ నిర్వహించారు. అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామినేని వైద్య విజ్ఞాన సంస్థ అధ్యాపకులు డా. బాబాసాహెబ్ లక్ష్మణ్‌సింగ్ కుదగి(కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్), డా. రామ్ మోహన్ రావు (మెడికల్ సూపరింటెండెంట్) ,డా. సిహెచ్. విజయ్ భాస్కర్ రెడ్డి (హెచ్ఓడి ప్రొఫెసర్, చర్మవ్యాధి విభాగం) ,డాక్టర్ పి. నవనీత రెడ్డి (ప్రొఫెసర్, చర్మవ్యాధి విభాగం ),ఎ.కవితా (కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ),డా. ఎస్.కె. హాజీ(డెర్మటాలజీ విభాగం, అసిస్టెంట్ ప్రొఫెసర్), డా. రాజ్‌కుమార్(ఈఎస్ఐ ఆసుపత్రి మాజీ వైద్య పర్యవేక్షకుడు,కామినేని



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ – జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్), . డా.సతీష్(మైక్రోబయాలజీ విభాగాధిపతి బీవీదీ,ఉప ప్రిన్సిపల్,కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్),డా. రంగారావు(ఉప ప్రిన్సిపల్, కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ,డా. ఎం. సోనియా (డెర్మటాలజీ విభాగం సీనియర్ రెసిడెంట్), డా. జి. దివ్య (డెర్మటాలజీ విభాగం, 3వ సంవత్సరం పీజీ ) ,డా. కె. సమ్విత,డా. ఎన్. ప్రణీత్ చంద్ర(డీవీఎల్ విభాగం, సీనియర్ రెసిడెంట్లు ), డా. బి. దివ్య ,డా. ఎ. శ్రీమతి(డెర్మటాలజీ విభాగం, 3వ సంవత్సరం పీజీ విద్యార్థులు),డా. కె. వేద వ్యాస్,డా. జి. ప్రణవి , డా. బి. రేణుక(డెర్మటాలజీ విభాగం, 2వ సంవత్సరం పీజీ విద్యార్థులు), శైల జ(నర్సింగ్ సిబ్బంది) ఇంటర్న్లు, నర్సింగ్ విద్యార్థులు మరియు వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుష్ఠు రహిత సమాజం లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చిట్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వీరే

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రెండో వార్డ్ కు జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ మూడో వార్డు గాలి యాదమ్మ లింగయ్య నాలుగో వార్డ్ కోనేటి ఎల్లయ్య ఐదవ వార్డు గుండెపైన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్ ఆరవ వార్డు జిరిపోతుల సత్యనారాయణ, ఏడవ వార్డు దేశపాక లత రాజేష్, ఎనిమిదవ వార్డు కుక్కల మోహన్, 9వ వార్డు ఏర్పుల పరమేష్ యాదవ్, పదవ వార్డు సిలివేరు మోనిక శేఖర్, 11వ వార్డు బొబ్బలి సందీపా రామ్ రెడ్డి, 12వ వార్డు పందిరి గీతా రమేష్ లను ప్రకటించారు. సిపిఎం పార్టీతో పొత్తులో భాగంగా ఒకటో వార్డును ఆ పార్టీకి కేటాయించారు. అభ్యర్థులను డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు లు అభినందనలు తెలిపారు.

## అవగాహనతోనే కుష్టు వ్యాధి నివారణ

### ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం యాదవ్



**చిట్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** అవగాహనతో కుష్టు (లెప్రసీ) వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం యాదవ్ అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కుష్టి (లెప్రసీ) వ్యాధి నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుష్టి వ్యాధి నొప్పులేని వ్యాధి కావడం వల్ల చాలామంది గుర్తించకుండా దాగి ఉండే అవకాశాలు ఉన్నాయని, అలాంటి కేసులను తొలిదశలోనే గుర్తించి చికిత్స ప్రారంభిస్తే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎండీటీ పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించు కోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందు బాటులో ఉన్న ఎండీటీ మందులతో కుష్టి వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. వివక్షతను అంతం చేయడం – గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, లెప్రసీ నిర్మూలనకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి. స్వరాజ్యం, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఉప సర్పంచి ఉయ్యాల నరేష్, వార్డు సభ్యులు జనపాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు సైదులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రమదానం, రోగులకు పండ్ల పంపిణి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. జాతిపితకు నిజమైన నివాళి స్వచ్ఛత పరిశుభ్రత పేదలకు సేవలు అని వారన్నారు. మానవసేవే మాధవసేవ అని క్లబ్ ప్రెసిడెంట్ మంచి కంటి సంతోష్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రపరిచారు. కార్యక్రమంలో కార్యదర్శిలు పసునూరి సంపత్ సుమ కోశాధికారి గొర్రె వెంకన్న పల్లెర్ల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో భూ సారం పెరుగుతుంది

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**కట్టంగూర్, జనవరి 30, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం పరిధిలో చెరువుఅన్నారం గ్రామంలో జాతీయ నూనె గింజల పథకం 202526 కింద యాసంగిలో విత్తనాలు పంపిణీ చేసిన రైతుల పొలాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వేప నూనె వేరుశనగ ఉపయోగాలు తెలియజేస్తూ వేరుశనగ పంట కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే పంట మార్పిడి చేసుకోవడం వలన భూమిలో సారం పెరిగి వచ్చేసారి వేసుకునే పంట మంచిగా పండి దిగుబడి పెరుగుతుందని, పత్తి పంట తర్వాత యాసంగిలో పెసర మినుము వేరుశనగ వంటి నూనె గింజల, పప్పు పంటలను వేసుకోవడం వల్ల భూమిలో పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు పెరగడం వలన ఆ తర్వాత వేసే పంటలు లో ఎరువుల వాడకం తగ్గడమే కాకుండా భూమి సారవంతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ ఉమారాణి, కీర్తి, ఏఈఓ రమణ మరియు రైతులు గద్దపాటి శ్రీను, కొమ్ము ఆంజనేయులు, కొమ్ము చిరంజీవి, జక్కలి అవిలయ్య, దెందే సురేష్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30** రానున్న శివరాత్రి పర్వదినం సందర్భంగా నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లపై ఆలయ చైర్మన్ అర్చకులు కమిటీ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ గ్రామ ప్రజలు భక్తుల సహాయ సహకారాలతో ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. దాతలు సహకరించి ఆర్థిక హార్ధిక సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్,ప్రధాన అర్చకులు నిడికొండ భగవాన్ శర్మ,డైరెక్టర్లు జేరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, వేముల మాధవి,వడ్డేగోని నాగమణి, సోమ మాధవి, యాద వెంకన్న, పసునూరి వాసవి దయాకర్ , గర్దాస్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు నడింపల్లి నరేష్,మేడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ బరిలో ఉన్న బిజెపి అభ్యర్థులు

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపాలిటీ లో బిజెపి అభ్యర్థులు అన్ని వార్డులలో నామినేషన్లు దాఖలు చేశారు. ఒకటో వార్డుకు రుద్రవరం లింగస్వామి, రెండవ వార్డుకు గుండాల పవిత్ర నరేష్, మూడో వార్డుకు శ్రీలత రాకేష్, నాలుగో వార్డ్ కు ఉండ్రాతి నాగరాజు, ఐదవ వార్డు కు ఈడుదుల నరసమ్మ, ఆరో వార్డుకు గంజి గోవర్ధన్, ఏడో వార్డుకు పాల లక్ష్మమ్మ, ఎనిమిదవ వార్డుకు కన్నెబోయిన మహ లింగం, మాస శ్రీనివాస్, 9వ వార్డుకు కూరెళ్ళ శ్రీనివాస్, పదవ వార్డుకు కోనూరు సంజయ్ దాస్ గౌడ్, 11వ వార్డుకు దుడ్డు భాగ్యమ్మ, 12వ వార్డుకు అశ్విని శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేసినట్లు పార్టీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ తెలిపారు.

## డిండి యువత చేయూత

**డిండి, జనవరి 29, ప్రభాతవార్త,**



మండల కేంద్రంలోని డిండి యువత చేయూత అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డిండి మండల కేంద్రంలో మరణించిన రెండు కుటుంబాలకు పదివేల చొప్పున 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నల్లగంతుల ఇదమయ్య, పొలం శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను పరామర్శించిన నేతకాని

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30 మండలంలోని నెమ్మాని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న తండ్రి కర్నాటి అంజయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ శుక్రవారం చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకన్న, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,వార్డు సభ్యుల కుట్ల శ్రీకాంత్, తదితరులున్నారు.

# ఆడపిల్లలను రక్షించి చదివిద్దాం

**అనంతగిరి జనవరి 30 ప్రభాత వార్త:**

ఆడపిల్లలు చదివించి బాల్యవివాహాల నుండి రక్షిద్దామని వాయిలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ఆడపిల్లలను రక్షించి చదివిద్దాం అన్నారు. బాలికల పట్ల సమాజం చూపుతున్న వివక్షను రూపుమాపడమే అందరి లక్ష్యంగా ముందడుగు వేయాలని అన్నారు. ఒకప్పుడు ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి పుట్టిందని అనుకునే వారు, వరంగా భావించే వారు కానీ కాలక్రమేణా సమాజంలో



వింత మార్పు వచ్చింది. ఈనాడు ఆడపిల్ల పుడితే భారం అనే భావన సమాజంలో అల్లుకు పోయిందని అన్నారు. ఆడపిల్లల భ్రూన హత్యలు పెరిగాయన్నారు బాల్య వివాహాలు చేసుకుంటే జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తారన్నారు. బాల్య వివాహాలు ఇప్పటికి కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్లు సర్వేలో వెల్లడయిందన్నారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖల అధికారుల సహకారంతో అంగన్వాడీ టీచర్లు, సచివాలయ మహిళా పోలీసులు, అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌమ్య, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం నాగేందర్ రెడ్డి, న్యాయ సేవా సమితి కోఆర్డినేటర్ కోటయ్య, కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి, అంగన్వాడి టీచర్లు సుజాత, జ్యోతి, ఆశా వర్కర్లు మరియమ్మ, సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ మృతికి పోలీసులే కారణం : మందకృష్ణ

**అనంతగిరి జనవరి 30 ప్రభాత వార్త:**

కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణమ్మని అందుకు సాక్షాదారాలు ఉన్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బొడ్డు కుటుంబం అధ్యక్షతన నిర్వహించిన కర్ల రాజేష్ సంతాప సభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారన్నారు. గత 70 రోజులుగా మాదిగ జాతి న్యాయం కోసం పోరాటం చేస్తుంటే వారు మౌనంగా ఉంటున్నారని, కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద మౌనం వీడాలని లేదంటే రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. రోజుల తరబడి పోరాటం చేస్తున్నా కనీసం పోలీసుల నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని, చట్టవిరుద్ధంగా తీవ్రంగా చిత్రహింసలు పెట్టారని ఆ కారణంగానే ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చనిపోయాడని అన్నారు. రాజేష్ మృతికి ప్రధాన కారకులు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం అని అన్నారు. అందుకే వాళ్ళను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తున్నామని అన్నారు. అయితే కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగంను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కారకుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని అన్నారు. సురేష్ రెడ్డిని



కాపాడుతున్నది మంత్రి ఉత్తమ్ దంపతులే అని అన్నారు. గత ఎన్నికల్లో 70 మాదిగలు ఉత్తమ్ దంపతులకు ఓట్లు వేసి వారి గెలుపుకు సహకరించారని అన్నారు. కానీ మాదిగ బిడ్డను చంపిన పోలీసులను కాపాడుతూ ఉత్తమ్ దంపతులు మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికి ఉత్తమ్ దంపతులు ఈ లాకప్ డెత్ మీద నోరు విప్పకపోవడం ప్రశ్నార్థకంగా మిగిలిపోయిందని తెలిపారు. కర్ల రాజేష్ మృతి లాకప్ డెత్ కాకుంటే పోలిసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని, ఒకవేళ లాకప్ డెత్ అని భావిస్తూ అందుకు కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్ర డీజీపీ చిత్తశుద్ధి ఉంటే రాజేష్ లాకప్ డెత్ మీద సిట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ చేత లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా విచారణ జరిపిన కర్ల రాజేష్ ను పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోయాడని నిరూపిస్టామని అన్నారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఏ లాకప్ డెత్ కేసులో కూడా పోలీసులకు శిక్షలు పడేలేదని, పోలీసులు తమ శక్తితో అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసి సాక్ష్యాలను కనుమరుగు చేస్తారని రంగనాథ్ మిశ్రా కమిషన్ స్పష్టంగా చెప్పిందని అందుకు అనుగుణంగానే కర్ల రాకేష్ లాకప్ డెత్ కేసులో కూడా సాక్ష్యాలు కనుమరుగు చేయడానికి అన్ని ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారని అన్నారు. కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. ఫిబ్రవరి 5 న ఛలో సూర్యాపేట పిలుపునిస్తున్నమని, మాదిగ ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండపల్లి సూరి మాదిగ, ఎం ఎస్ ప మండల అధ్యక్షులు ఆకారపు కొండలు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, కుడుముల శ్రీను మాదిగ, పిడమర్తి వెంకట్రావు ,తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెబోయిన అంజి యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు చింత సతీష్, సిపిఐ మండల కార్యదర్శి యరసాని రవి, మహిళ నాయకురాలు వెంపటి నాగమణి, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి నూకల గోపాల్ యాదవ్, కాంగ్రెస్ అనంతగిరి గ్రామ శాఖ నకిరికంటి సత్యానంద్, అనంతగిరి మాదిగ సంఘం పెద్దలు కొత్తపల్లి ఏసు పాదం, నకరికంటీ పున్నయ్య, వార్డు మెంబర్లు పోకల కొండయ్య, మాసిపంగు చరణ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు



**అనంతగిరి జనవరి 30 ప్రభాత వార్త:**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బొజ్జగూడెం తాండ గ్రామంలో శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలు, సత్యం అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సాధించిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా నాగమణి రవి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గోని నివాళులు అర్పించారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన



**నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త**

:మండలంలోని వల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కుష్టివ్యాధి పై అవగాహన కల్పించి నివారణకు ప్రజలను చైతన్య పరచాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపు వద్దన్నారు. వ్యాధి నిర్ధారణకు తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. చికిత్స ద్వారా కుష్టి వ్యాధి నిర్మూలన అవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పౌర హక్కులకు భంగం కలిగించవద్దు



**నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త:**

గ్రామ ప్రజలందరూ సమానత్వంతో మెలగాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సివిల్స్ రైట్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించవద్దని, కులమతలకు అతీతంగా అందరూ ఒకటేనని భావనతో మెలగాలని కోరారు. ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు గోపాలరావు, మల్సుర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనిషా, కాసాని మాదవి గోపినాద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గుండు విజయరామారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, వివో, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ వర్ధంతి

**నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త**



:మండల కేంద్రమైన నడిగూడెంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు గాంధీ ప78వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నడిగూడెం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. శాంతి అహింస ద్వారానే దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు గజ్జి అప్పారావు. దివ్వేల శ్రీనివాసరావు. కొండా వెంకన్న. వందనపు కృష్ణమూర్తి తోట శీను. కొత్తూరు శ్రీనివాస్. వందనపు మోహన్. వందనపు విజయ్. చల్లారత్నం. సిరంగి దుర్గారావు చిల్లం చర్ల ఉపేందర్ కారం శెట్టి యుగంధర్. మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్. రఫీ తదితరులు పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ

**నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త:**

కుష్టు వ్యాధి నిర్మూలన లో భాగంగా స్థానిక గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నాయకులు ప్రతిజ్ఞ చేశారు. పల్లె దావకాన డాక్టర్ హరినాథ్ ప్రతిజ్ఞ చేయించారు. కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు, దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాదవి గోపినాథ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్, చిల్లంచర్ల సత్యనారాయణ, బెల్లంకొండ సత్యనారాయణ, యలక రామిరెడ్డి, గుండు విజయరామారావు, దాసరి శ్రీనివాస్, పల్లపు నాగేశ్వరరావు, కాసాని శివకృష్ణ, కొండా వెంకన్న, షేక్ జలీల్, కత్తి విజయ్, మోలాన, శ్రీరాముల శ్రీను, యలక సంజీవరెడ్డి, షేక్ జలాలుద్దీన్, మన్నెం వెంకటరెడ్డి, కన్నిబోయిన కిషోర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి,30

:మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లోని మోడల్ హై స్కూల్ లో వివక్షకు ముగింపు గౌరవానికి భరోసా అనే నినాదంతో "స్పర్శ్" కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు..ఈ కార్యక్రమంలో బ స్తి దవాఖానా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ



అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్ల చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం లాంటి ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్థామని తెలిపారు. ప్రారంభ దశలోనే ఈ లక్షణాలను గుర్తించినట్లయితే అంగవైకల్యముకు దారి తీయకుండా రక్షించవచ్చునని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, లింగయ్య, తిరుమలాచారి తదితరులు పాల్గొన్నారు.




## మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం



హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరీ 30 (ప్రభాతవార్త ):

మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్య అధికారి కొనమంచిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాల పోటీలు ప్రారంభించారు.ముఖ్య అతిధులు గా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ కబడ్డీ పోటీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిగా స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సలహాదారు ప్రజాసేవకుడు పగడాల సైదులు వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. ఈ క్రీడల్లో మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ వాలీబాల్ ఖోఖో కరాటే అథ్లెటిక్స్ లనుండి సుమారు 100మందికి పైగా క్రీడాకారులు వచ్చారు. 150మందికి పైగా భోజన సదుపాయం కల్పించిన ప్రజా సేవకుడు పగడాల సైదులు స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సలహాదారులు ప్రజా సేవకుడు సైదులు స్వయంగా వారి ఖర్చులతో 150మందికి భోజన సదుపాయం కలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో అన్ని రకాల ఆటలాల్లో నైపుణ్యం కలిగిన ఆటగాళ్ళను గుర్తించి మండల జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ప్రోత్సహాయించి తెలంగాణ రాష్టం తరపున రాబోయే ఒలంపిక్స్ కి అందించాలి అనే ఉధ్యేశం తో సీఎం కప్ ఆట్యల పోటీలను నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ సత్యనారాయణ రిటైర్డ్ పి ఈ టీ జ్వాలా నర్సింహా రావు అమృత్తయ్య జార్జి రాములు సాయిబాబా లక్ష్మిరం వినయ్ కుమార్ భాను జగదీశ్ బ్రాహ్మం తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన

హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:



అనుముల మండలం యాచారం గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను శుక్రవారం పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం యాదగిరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నల్గొండ జిల్లాలో సుమారు 14,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, అందులో 2,500 ఎకరాలు ఫలదాయక దశలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో యాచారం వద్ద ప్రారంభించిన ఈ ఆయిల్ పామ్ మిల్ రైతులకు తమ పంటకు దగ్గరలోనే ప్రాసెసింగ్ సౌకర్యం కల్పించి, రవాణా ఖర్చులు తగ్గించి మెరుగైన ఆదాయం అందించనుందని తెలిపారు. ప్రారంభ దశలో ఈ మిల్‌ను 10 మెట్రిక్ టన్నుల సామర్థంతో ప్రారంభించగా, భవిష్యత్తులో దీనిని 120 మెట్రిక్ టన్నుల సామర్థం వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ఫ్యాక్టరీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రోజువారీ కూలీలు, శాశ్వత ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. కార్యక్రమంలో రాంబాబు (కొతలూరు సర్పంచ్), నలక సిద్ధార్థ రెడ్డి (కొతలూరు ఉప సర్పంచ్), కమ్మంపాటి శ్రీను (సిర్సనగండ్ల సర్పంచ్), పోషం చిన్న కోటి రెడ్డి (పెద్దగూడెం సర్పంచ్), సంఘాని కుమార్ (చీఫ్ ఇంజనీర్), ఎన్. రవీందర్ రెడ్డి (నార్త్ జోన్), రవికుమార్ (ఇంజనీర్), ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్,ఎస్ఐలను కలిసిన పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు, జనవరి 30 ప్రభాతవార్త :

గుర్రంపోడు మండలంలో ఇటీవల నూతన తహసిల్దారుగా కరుణశ్రీ, ఎస్సైగా వెంకన్న గౌడ్ లు బాధ్యతలు చేపట్టారు. వారిని శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు.మండలంలో భూ సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆయన వెంట అయితగోని కృష్ణ గౌడ్, కన్నెబోయిన అంజయ్య, నల్ల శ్రీరాములు, కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, ఓంకారం, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నందు, కొండపల్లి గిరి తదితరులున్నారు.

## మున్సిపాలిటీని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు రమేష్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 30



నందికొండ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయినా విజయేందర్ రెడ్డి నందికొండ నామినేషన్ ల సెంటర్ను సందర్శించి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నందికొండ కమిషనర్ అశోక్ రెడ్డి ఎంపీడీవో ఉమాదేవి ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి మాస్టర్ ట్రైనర్లు పాపి రెడ్డి దేవేందర్ రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు హెల్ప్ డెస్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దాతల సేవలు అభినందనీయం.



త్రిపురారం,జనవరి 30. ప్రభాతవార్త:

పేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలో భాగంగా విద్యార్థులు ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాటూరు సర్పంచ్ ధనావత్ వెంకట్రాం నాయక్ అన్నారు. మండలంలోని మాటూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక రేషన్ డీలర్ ధనవంతుడు రాములు కుమారులైన సందీప్, శివ లు పాఠశాల అభివృద్ధికి 15 వేల రూపాయలు అందించగా 1994 1999 పూర్వ విద్యార్థులు వాంకుడోత్ ప్రవీణ్, ధనావత్ వెంకటేష్, విజయలక్ష్మి, కలకొండ శివ, విజయ్ తదితరులు మైక్ సెట్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానా భాస్కర్ నాయక్ 10000 రూపాయలు విరాళంగా అందించగా, కే.మల్లయ్య 15000 రూపాయలు పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులకు ఉపయోగపడే పఠ న పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను అందించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు నాయక్, రాములు నాయక్ ప్రధానోపాధ్యాయులు వాసు నాయక్, ఉపాధ్యాయులు పండరి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరి క

హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:

హాలియా మున్సిపాలిటీ చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలోకి శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ బాకీ కార్డును విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో దేపావతు కృష్ణ నాయక్, మేలోజు శ్రీనివాస చారి, మర్రి నాగమణి, చిట్టిపోలు శ్రీనివాస్, కామిరెడ్డి ఎల్లారెడ్డి, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాన్ని పరిశీలించిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్



నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 30

బీసీ గురుకుల పాఠశాలను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ శుక్రవారం సందర్శించారు. ఆయన ఉదయం విద్యార్థులు ఫలహారం చేయు సమయానికి పాఠశాల చేరుకొని అక్కడ విద్యార్థులు భుజిస్తున్న ఫలహారాన్ని విద్యార్థులతో కలిసి భుజించారు అనంతరం ఆయన పాఠశాలలోని అన్ని తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు తప్పకుండా చేరుతారని అందుకు ఉదాహరణ తానేనని తాను చదువుకున్న రోజులలో వసతులు తక్కువ ఉన్నా కూడా చాలా కష్టపడి చదువుకున్నామని గుర్తు చేసుకున్నారు విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని వాటిని నేర్చుకోవాలని తెలిపారు అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలను అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్. ఏటిపి సంతోష్.సరిత ఇతర ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి.. డైరెక్టర్ రమేష్ కావడం విశేషం

# అభం శుభం ఎరుగని బలహీనులకు అక్రమ నోటీసులు...

**....నాడు ప్రభుత్వానికి అమ్మి..నేడు ప్రజలపై తిరుగుబాటు...**

**..నసర్లపల్లి గ్రామంలో బాధితుల ఆందోళ....**

**చింతపల్లి, జనవరి30, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్ల మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఒక వింత సంఘటన స్థానికులను ఆశ్చర్యానికి, ఆందోళనకు గురిచేసింది. గత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి అమ్ముకున్న భూమిలో ఇంకా 21 గుంటల మిగులు భూమి ఉందని చెప్పుకుంటూ, రెవెన్యూ అధికారులు కొందరు గ్రామస్తులకు నోటీసులు జారీ చేయడం అందరినీ అవాక్కయ్యేలా చేసింది. ఈ సంఘటన గ్రామస్తులకు మాత్రమే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ చర్చనీయాంశమైంది. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 8లో గత 40 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి అమ్మనుకున్న భూమి లో ఇంకా మాకు భూమి రావాలని రెవిన్యూ అధికారుతో నోటీసులు జారీ చేయడంతో గ్రామస్థులు ఆగ్రహ వ్యక్తం చేస్తూ శుక్రవారం వార్త పత్రికకు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, ఇదే గ్రామానికి చెందిన పూన్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి తన పట్టా భూమిని 1986 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వానికి అమ్ముకున్నాడు. ఈ భూమి సర్వే నంబర్ 8లో ఉండి, సుమారు 20ఎకరాల16గుంటలు విస్తరించి ఉంది. అప్పటి ప్రభుత్వం ఈ భూమిలో సుమారు 7 ఎకరాలను



కొనుగోలు చేసి, 1988లో ఇండ్ల స్థలాలులేని బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్లుగా విభజించి కేటాయించింది. ఈ కేటాయింపు ద్వారా లబ్ధిదారులు తమ స్థలాల్లో స్థిరపడి, ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇలా దశాబ్దాలుగా శాంతియుతంగా జీవిస్తున్న వారికి, ఇప్పుడు ఊహించని విధంగా రెవెన్యూ శాఖ నుండి నోటీసులు రావడం వారిని తీవ్ర ఆందోళనలో ముంచేసింది. ఈ నోటీసుల పకారం, అప్పటి భూమి అమ్మకంలో విక్రేతకు (పూన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి) ఇంకా 21 గుంటల మిగులు భూమి మిగిలి ఉందని, అది ప్రస్తుతం లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్ల స్థలాల్లోనే ఉందని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నోటీసులు జారీ చేయకుండా, ఒక ప్రైవేట్ సర్వేయర్‌ను ఉపయోగించి రహస్యంగా సర్వే చేయించారని, అనంతరం అధికారిక రికార్డులు సృష్టించి ఇప్పుడు నోటీసులు పంపుతున్నారని అంటున్నారు. ఇది సబబు కాదని, ఇది న్యాయ విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు తమ ఆవేదనను వివరిస్తూ, టీడీపీ హయాంలోనే తమకు ఇండ్ల స్థలాలు కేటాయించబడ్డాయని, అప్పట్లోనే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంకింద ఇండ్లు నిర్మించుకున్నామని చెప్పారు. కొందరు నాడు ఇండ్లు నిర్మించుకోగా, 2007-2008 సంవత్సరాల్లో మరికొందరికి ఇందిరమ్మ ఇల్లు పట్టాలు ఇచ్చి, ఆ పట్టా పత్రాల ఆధారంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటివరకు ఈ సర్వే నంబర్ 8లో దాదాపు 200కు పైగా ఇండ్లు నిర్మించబడి, కుటుంబాలు శాంతియుతంగా జీవనం సాగిస్తున్నాయి. అయితే, ఇంతమందికి నోటీసులు రాకుండా, కేవలం 14 మందికి మాత్రమే రెవెన్యూ కార్యాలయం నుండి నోటీసులు రావడం అత్యంత విడ్డూరంగా, సందేహాస్పదంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇది ఏదో దురుద్దేశంతో జరుగుతున్నట్టు అనిపిస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటూ, పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సంఘటన భూమి కేటాయింపులలో పారదర్శకత లోపం, అధికారుల నిరక్ష ్యం లేదా దురుద్దేశాలను ప్రశ్నిస్తోంది. బడుగు బలహీన వర్గాలు దశాబ్దాలుగా స్థిరపడిన స్థలాల్లో ఇప్పుడు అనిశ్చితికి గురవుతున్నారు. ఇది ప్రభుత్వ వ్యవస్థలోని లోపాలను బయటపెడుతోంది. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యో రక్షతి రక్షితః

**నాంపల్లి, జనవరి30, ప్రభాతవార్త:**

పిఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండలం పెద్దాపురం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షి తః, వృక్షో రక్షతి రక్షి తఃలా ఇంతకు ముందు లేని కొత్త పదం విద్యో రక్షతి రక్షి తః అంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యను సరియైన ఆయుధంగా చేసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం



పాండురంగారావు విద్యార్థుల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ఇలాంటివారు అరుదుగా ఉంటారని వారి శ్రమను, పట్టుదలకు ప్రతిఫలంగా విద్యార్థులు మంచి ఫలితాలతో వారికి బహుమతిగా ఇవ్వాలని సందర్భంగా ఆయన ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ను అభినందించారు. గతంలో చదువుకునే సమయంలో పాఠశాలలో కనీస వసతులు కూడ లేవని, ఐన కష్టపడి ఈ స్థాయికి చేరామని, క్రమశిక్షణతో చదివిన చదువు ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానానికి చేరుస్తుందని తెలిపారు. ఇప్పుడు కష్టపడి చదివి తేనే మంచి ఫలితాలు వస్తాయని లక్ష ్యం పెట్టుకుంటేనే భవిష్యత్తులో సంతోషంగా గౌరవంగా ఉంటామని ఆయన విద్యార్థులకు సూచించారు. పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మండల, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు సిఐ దూది రాజు, పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి  ్మ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆంజనేయులు రఘునందన్ సుమలత బాల లింగమ్మ కోటేష్ మరియు

## చివరి రోజు హోరెత్తిన నామినేషన్లు ..

**చండూరు, జనవరి30, ప్రభాతవార్త:**

**చండూరు ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలుకు చివరి రోజైన శుక్రవారం నామీనేషన్లు భారీగా దాఖలయినట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు మూడవ రోజు 84సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు ఎన్నికల జిల్లా సహాయ అధికారి మల్లేశం తెలిపారు. 1 వ వార్డు10, 2 వ వార్డు12, 3వ వార్డు05, 4వ వార్డు13, 5వ వార్డు04, 6 వ వార్డు 06, 7వ వార్డు12, 8 వ వార్డు10, 9వ వార్డు06, 10వ వార్డు12, పార్టీలవారీగా కాంగ్రెస్45, బిజెపి20, బిఆర్ ఎస్26, బిఎస్‌పి03, స్వతంత్రులు16, ఇతరులు07

## రైస్ మిల్లుల్లో వడ్ల సేకరణ వివరాలు ఉండాలి

**చండూరు, జనవరి30, ప్రభాతవార్త:**

రైస్‌మిల్లుల్లో వడ్ల కొనుగోలు సేకరణ వివరాలు ఉండాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ మాచన రఘునందన్ తెలిపారు. శుక్రవారం చండూరులో బిన్నీ రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. వడ్ల సేకరణ వివరాలు లేనిపక్షంలో ఆయా మిల్లులపై అనుమానాలు కలిగే అవకాశం ఉన్నద ని అన్నారు. కొన్ని రైస్‌మిల్లుల్లో రేషన్ బియ్యం దందా జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయని, రేషన్ బియ్యంను నూకలుగా మార్చే దందాకు రైస్ మిల్లులు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం దందా చేస్తేసదరు రైస్‌మిల్లును సీజ్‌చేయడం ఖాయమని హెచ్చరించారు. రైతుల వివరాలు, వారి నుంచి కొనుగోలు చేసిన, సేకరించిన వడ్ల వివరాలు మిల్లులో కచ్చితంగా ఉండాలన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

**కొండమల్లేపల్లి, జనవరి30, ప్రభాతవార్త:**



శ్రీలక్ష్మి  ్మ చెన్నకేశవ స్వామి అనుగ్రహం ప్రతి ఒ క్కరికి ఉండి, స్వామివారి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చెన్నారం గ్రామంలో గల శ్రీలక్ష్మి  ్మ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలుచేశారు. ప్రతి ఒక్కరూ శ్రీలక్ష్మి  ్మ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోశాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శుక్రవారం శ్రీ లక్ష్మి  ్మ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా రవీంద్రకుమార్ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిజువి రెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు, సర్పంచ్ రమావత్ తులసిరామ్, దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కిషన్, ఏర్పుల జనార్దన్, జబ్బర్, అంజి, కృష్ణ రెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## రాంరెడ్డిపల్లి నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ



**మర్రిగూడ జనవరి 30ప్రభాతవా**

మ్తండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మున్నయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీలో జరుగుతున్న పనులు, మొక్కల పెంపకం విధానం, నిర్వహణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మొక్కల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ఉపాధి హామీ పనులు నిబంధనల ప్రకారం సాగాలని సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా, ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు, పంచాయితీ కార్యదర్శి నజీర, వార్డు సభ్యుడు లపంగి మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజ్ యాదయ్య, వడ్డె లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో చీఫ్ మినిస్టర్ కప్-2025 మండల స్థాయి క్రీడలు



**మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 30**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం చీఫ్ మినిస్టర్ కప్-2025 మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో జరిగిన పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం గం.10.00 గంటలకు ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ మరియు యోగా విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు జరిగాయి. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ప్రతిభను చాటుకున్నారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెమెంటోలు మరియు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, తహసీల్దార్, మండల విద్యాధికారి, సీనియర్ క్రీడా సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, గౌరవ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని వారు పేర్కొన్నారు.

## రేపు సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**మర్రిగూడ జనవరి 30ప్రభాతవా**



మ్తర్రిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలు రేపు ప్రారంభం కానున్నాయని ఎంపీడీవో మునయ్య గురువారం తెలిపారు. మండల పరిధిలోని ఆసక్తి గల యువతీ-యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన వారు రేపు ఉదయం 9 గంటలకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీవో మునయ్య కోరారు.

# జర్నలిస్టులకు త్వరగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టి యు డబ్ల్యూ జె హెచ్ 143 కృషి చేస్తుందని, అక్రిడేషన్ కార్డులను జర్నలిస్టులకు త్వరగా ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. చిట్యాల లోని బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చిట్యాల మండల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యమానికి ఆయన హాజరైనారు. అధ్యక్షుడిగా రేగొండ వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి గా చెన్నోజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గా బొడిగె విజయ్ కుమార్, కార్యదర్శి మూడ వెంకటాద్రి లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జయశంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు కూడా వర్తింపజేయాలని, ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి కార్పోరేట్ వైద్యం అందేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి,



సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ ప్రత్యేక దృష్టిని సారించి అందుకను గుణంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి, కార్యదర్శులు మూడ వేణు, చిరబోయిన మల్లేష్, టి ఇ ఎం జే యూ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానయ్య, నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షుడు కొమ్ము యాదగిరి, ప్రధాన కార్యదర్శి శిరసు రమేష్, నకిరేకల్ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, బండారు చందు, కారంపూరి మధు, మారగోని శ్రవణ్, సంతోష్, దేశగాని సాయికుమార్, పల్లపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# చిట్యాలలో చరిత్రాత్మక ఘట్టం

## - ట్రాన్స్ జెండర్ అభ్యర్థి నామినేషన్



**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారిగా ట్రాన్స్ జెండర్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు నాగిళ్ల సుధాకర్ (ట్రాన్స్ జెండర్) స్వతంత్ర అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ సమర్పించారు. సమాజంలో లింగ సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ దిశగా ఇది కీలక ముందడుగుగా పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు రాజకీయంగా వెనుకబడ్డ వర్గాలకు ఇది స్ఫూర్తినిచ్చే అంశమని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉన్నాయనే సందేశాన్ని ఈ నామినేషన్ తెలియజేస్తోందని పలువురు పేర్కొన్నారు. చిట్యాల రాజకీయ చరిత్రలో ఇది ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునే సంఘటనగా మారింది.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త .జనవరి 30**




నకిరేకల్ పట్టణంలోని తిజులీ స్కూల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా పేదలు, నిరుపేదలు ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స పొందేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, లయన్స్ క్లబ్ మరియు యశోద హాస్పిటల్ సేవలు సమాజానికి ఆదర్శమని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపల్‌లో చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ లో మొత్తం 12 వార్డు లు ఉండగా నామినేషన్ల చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొదటిరోజు 9 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజు 44, చివరి రోజు భారీగా 53 నామినేషన్లతో మొత్తం 106 నామినేషన్లు దాఖలు అయ్యాయని కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. 1 వ వార్డు లో 15 సెట్లు, 2 వ వార్డులో 9, 3 వ వార్డులో 9, 4 వ వార్డులో 7, ఐదో వార్డులో 7, ఆరవ వార్డులో 8, ఏడవ వార్డులో 10, ఎనిమిదో వార్డులో 8, 9వ వార్డులో 8, పదో వార్డులో 11, 11వ వార్డులో 8, 12వ వార్డులో 6 చొప్పున మొత్తం 73 మంది అభ్యర్థులు 106 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని ఆయన తెలిపారు. పార్టీల వారీగా మొత్తం 12 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 34, బి ఆర్ ఎస్ పార్టీ 33, భారతీయ జనతా పార్టీ 15, బి ఎస్ పి 3, సిపిఎం 3 లతో పాటు ఇతరులు 18 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆగు అశోక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శేపూరి రవీందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

# జాతిపితకు ఘన నివాళి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30**



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని వాసవిభవన్లో, గ్రంథాలయంలో మండల ఆర్యవైశ్య మహాసభ, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం జాతిపిత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాలలో మండల అధ్యక్షుడు బిళ్ళకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షుడు ఇడుకుల్ల బిక్షమయ్య, కోశాధికారి బండారు శ్రీనివాస్ , శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాల స్వామి దేవస్థాన చైర్మన్ దోసపాటి ప్రసాద్, గౌరవ సలహాదారు బూరుగు జనార్ధన్,దోసపాటి కోటేశ్వర్, యూత్ అధ్యక్షుడు పసునూరి సంపత్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచికంటి సంతోష్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,బండారు రమేష్, వాసవి క్లబ్ కోశాధికారి గర్రె వెంకన్న,ప్రవీణ్, పసునూరి చంద్రశేఖర్, దోసపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి సందర్శన, రికార్డుల పరిశీలన,

**కట్టంగూర్, జనవరి 30, ప్రభాతవార్త,**

నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి శుక్రవారం మండలంలోని మునుకుంట్ల గ్రామంలోని సర్వే నెం. 725, 5.00 ఎకరాల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజ్ గోడౌన్ కోసం గుర్తించిన భూమిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ సాధ్యాసాధ్యల గురించి పరిశీలన చేశారు. అనంతరం అదే ప్రయోజనం కోసం కల్మెర గ్రామంలోని సర్వే నెం. 263, 3.00 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో ఉన్న అవకాశాలను మండల తహశీల్దార్ ఏ.పుష్పలత తో కలిసి పరిశీలించారు. అనంత రం మండల తహశీల్దార్ కార్యాల యం రెవెన్యూ సిబ్బందితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి, పెండింగ్ ఫైళ్ళను, ఇతర రికార్డులను పరిశీలించారు. పెండింగ్ రికార్డులను సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలోని ఫైళ్ల పరిష్కారాన్ని సమీక్షించి, కార్యాలయ ఉత్తర్వులను పరిశీలించి, అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ సమీక్షలో మండల తహశీల్దార్ ఏ.పుష్పలత, డిప్యూటీ తహశీల్దార్ ఆల్బర్ట్ ఫ్రాంక్లిన్, గిర్దవారి జి.వి.ఎస్ రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్లు భాగ్యలక్ష్మి, సంతోష, రవి, రఘు, ఆయా గ్రామ పంచాయతీల జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు

## : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత అమలు కాని హామీలతో గద్దెని మించి అన్ని వర్గాల ప్రజలని మోసం చేసిందని, ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పదవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నిమ్మనగోటి శ్రీను యువశక్తి యూత్ చెందిన యువకులు బి.ఆర్.ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డియర్ స్పాలనలో 40 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించానని అభివృద్ధి పనులను చూసి మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓటేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ చాడ కిషన్ రెడ్డి, జడల ఆది మల్లయ్య, శేపూరి రవీందర్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బొబ్బల శివశంకర్ రెడ్డి, కమ్మంపాటి సతీష్ తదితరులు ఉన్నారు.

# నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

### మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి

### బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు





**నల్గొండ. ప్రభాతవార్త. జనవరి 30** ఫిబ్రవరి 11న జరిగే నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారుశుక్రవారం తన సతీమణి నల్గొండ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిచే 32వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా నామినేషన్ వేయించారుఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో కేంద్ర, రాష్ట్రాల నుంచి అత్యధిక నిధులు వస్తాయన్నారుదీంతో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారుఇప్పటికే పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లోని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్గొండలో అభివృద్ధి శూన్యమని అన్నారు గతంలోనూ, ఇప్పుడూ నల్గొండ అభివృద్ధి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితోనే జరిగిందని పేర్కొన్నారు గత మున్సిపల్ ఎన్నికల్లో కొద్ది తేడాతో చైర్మన్ పీఠం చేజారిందని తెలిపారు అప్పట్లో భువనగిరి ఎంపీ గా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రచారానికి ఎక్కువ సమయం కేటాయించకపోవడంతో ఫోటో తోనే 20 స్థానాల్లో కౌన్సిలర్లు విజయం సాధించాం . ఈసారి 48 డివిజన్ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు అన్ని స్థానాలు గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధితో పాటు పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొందని అన్నారు. నల్గొండలో ఎలాంటి ఘర్షణలకు తావు లేదని తెలిపారు.తనను కౌన్సిలర్గా, వైస్ చైర్మన్గా, చైర్మన్గా చేసిన వార్డు ,పట్టణ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఫిబ్రవరి 11న జరిగే నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనను మేయర్ అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో నల్గొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు పోతానని అన్నారు. తాను పోటీ చేస్తున్న 32వ డివిజన్తో పాటు అన్ని వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. గతంలో కౌన్సిలర్గా గెలిపించిన ప్రజలు కార్పొరేటర్ గా ఈసారి కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి, బండా వెంకటేశ్వర్ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, భోదనం సుధాకర్ రెడ్డి,ఖమ్మం పాటి శేఖర్, సైదులు గౌడ్, అలుగుబెల్లి కిరణ్ రెడ్డి, బండ అంజిరెడ్డి,వంగాల సుమతి, రాపర్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### లని అధికారులను ఆదేశించి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 30** శుక్రవారం కలెక్టరేట్లోని తన





చాంబర్లో జిల్లా ఇంటర్మీడియట్ , సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ ప్రాక్టీకల్స్ పరీక్షల పై సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 11 వరకు ఉంటాయని,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయని తెలిపారు.ఈ పరీక్షలకు జిల్లాలోని 143 జూనియర్ కళాశాలల నుండి మొత్తం 9,251 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందులో జనరల్ విభాగంలో 6,092 మంది, వొకేషనల్ విభాగంలో 3,159 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం విద్యార్థుల్లో ఎంపిసి లో 3,850 మంది, బైపిసి లో 2,016 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కు నల్గొండ జిల్లాలో మొత్తం 86 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో 57 జనరల్ జూనియర్ కళాశాలలు మరియు 29 వొకేషనల్ జూనియర్ కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులు పరీక్ష విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సహకారంతో ప్రత్యేక బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించిన పత్రాలు, రికార్డులు సకాలంలో చేరవేయడానికి స్పీడ్ పోస్టు సేవలను వినియోగించాలని చెప్పారు.పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని, అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు అనుకూల వాతావరణంలో పరీక్షలు రాయడానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి దశ్రు ప్రిన్సిపల్స్ రాకేందు కుమార్ ,ధనరాజ్ ,పద్మ , శ్రీదేవి పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల వెల్లువ

### దాఖలైన మొత్తం నామినేషన్లు 582

**నల్గొండ టౌన్ జనవరి 30, ప్రభాత వార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ దాఖలు చివరి రోజు ఒక్కరోజే 414 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 48 డివిజన్లకు పోటీలో 334 మంది అభ్యర్థులు కాగా ఇప్పటివరకు మొత్తం 582 నామినేషన్లు దాఖలయ్యాయి.పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. .. భారత జాతీయ కాంగ్రెస్: 143,.. భారత రాష్ట్ర సమితి : 134.. భారతీయ జనతా పార్టీ : 123.. ఏఐఎంఐఎం : 17.. బహుజన సమాజ్ పార్టీ : 04.. భారత కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) పార్టీ : 04 .. ఆప్ :01 .. ఇతర రిజిస్టర్డ్ పార్టీల నుంచి : 56 .. స్వతంత్ర అభ్యర్థులు : 100.. టిడిపి, వైఎస్సార్సీపీ నుంచి నామినేషన్లు లేవు... నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్రిముఖ పోటీగా మారుతున్న పరిస్థితి నెలకొండగా నామినేషన్లతో నల్లగొండ మున్సిపల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి.



## నల్లగొండ వార్త

# కంట్రోల్ రూమ్ లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ఫిర్యాదులన్నింటిని రిజిస్టర్ లో నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



**నల్గొండ ప్రభాతవార్త జనవరి 30** శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నిక్షల జిల్లా కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటివరకు కంట్రోల్ రూమ్ కు వచ్చిన ఫిర్యాదులు, టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కు వచ్చిన ఫిర్యాదులు, అలాగే వాట్సాప్ నంబర్ 6305951279 కు వచ్చిన ఫిర్యాదులను రిజిస్టర్లో తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ కు వచ్చిన అన్ని రకాల ఫోన్ కాల్స్ ఫిర్యాదులన్నింటిని ప్రత్యేకంగా రిజిస్టర్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులు ,వాట్సాప్ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయాలని, వెంటనే సంబంధిత నోడల్ అధికారులు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే ఆ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ,ముఖ్యంగా నోడల్ అధికారులు వారి ఫోన్ నెంబర్లు, మున్సిపాలిటీ వారిగా సమాచారం , ఇతర సమాచారం అంతా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందికి ఫిర్యాదుల నమోదు పై పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఏదైనా ఫిర్యాదులను చేయదలిస్తే జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

# పట్టణంలో అక్రమంగా వేసిన షెడ్లను తొలగించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**రామన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త**

రామన్నపేట పట్టణంలోని స్థానిక సుభాష్ సెంటర్లో ప్రభుత్వ



జూనియర్ కళాశాల ఎదురుగా అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను శుక్రవారం స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలకవర్గం పాల్గొని తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు తాసిల్దార్ లాల్ బహుదూర్ సమక్షంలో ఈ అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మోటి రమేష్, వార్డు సభ్యులు జాఢ సంతోష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్, నాసర్, మాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**బీబీనగర్, జనవరి 30 ప్రభతవార్త:**



కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి ఉపాధి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సమ్మె రోజు మండల కేంద్రంలో జరుగు ప్రదర్శన, సభల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సిఐటియు మండల సదస్సులో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు తో పాటు జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, ఉద్యోగ ఫెడరేషన్లు, రాష్ట్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వ హించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బీబీనగర్ లో సమ్మె ప్రదర్శన, సభ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కావెంజర్స్, మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, హమాలీలతో పాటు పరిశ్రమల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లులు అమలులోకి వస్తే మండలంలో పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటి వరకు పొందుతున్న హక్కులు, చట్టాలు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయుచుకుంటాయని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తారని అందుకే కార్మికులు యూనియన్ల కతీతంగా, ప్రాంతాలకతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ ప్రభావం స్కీం వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికుల పైన పడనున్నదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మిగతా హమాలి, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ కు మరిన్ని ఇబ్బందులు రానున్నాయని అన్నారు. మండలంలో రానున్న కాలంలో ఉపాధి హామీ పనులు ప్రశ్నార్థకంగా మారనున్నాయని అన్నారు. విద్యుత్తు సవరణ బిల్లు ద్వారా దేశవ్యాప్తంగా విద్యుత్తును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని, ఇది కనుక అమలు అయితే గ్రామాల్లో రైతులు చేసిన కష్టం కరెంట్ బిల్లులకే సరిపోనున్నదని తెలిపారు. వ్యవసాయ పెట్టుబడి, జీవనం కోసం అప్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. రైతాంగం అప్పులపాలై గతంలో లాగా ఆత్మహత్యలు సంభవించు నున్నాయని అన్నారు. విత్తన సవరణ బిల్లు ద్వారా విత్తనాల ధరలు మరింత పెరుగు నున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో విత్తన ఉత్పత్తి కేంద్రాల మీద కేంద్రం పెత్తనం చేయనున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కాలంలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రాయితీనిచ్చిందని అన్నారు. ఒక్కసారి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా బడ్జెట్లో నిధుల కోతను విధిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా వివక్ష ప్రదర్శిస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు. కార్మికులను బానిసలుగా చూస్తూ రోజు వేతనం 176 రూపాయలు నిర్ణయించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఈ వేతనంతో ఒక్క వ్యక్తి కూడా బ్రతకలేడు, కుటుంబం ఎట్లా బతుకుతుంది అని ప్రశ్నించారు. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజకీయాలకతీతంగా ఐక్యంగా పోరాడాలని అన్నారు. అంతకుముందు కామ్రేడ్ కందాడి దేవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, పొట్ట యాదమ్మ, నాయకులు సిహెచ్ శ్రీనివాస్, మంద యాదగిరి, సయ్యద్ ఉమర్, ఎస్కే షాహెద, నాంపల్లి భాస్కర్, ఓవల్దాస్ సతీష్, బండారు శ్రావణ్, బాలబోయిన జంగయ్య, మేకల బాబు, సిల్వేరు రమేష్, ఎడ్ల పద్మ, సరస్వతి, ధనమ్మ, సుజాత, లావణ్య, కనకదుర్గ, అనూష, హేమలత, పాశం బాలయ్య, తొర్రి యాదగిరి, మార్కండేయ, పావని, నాన్కి, జగదీశ్, హరిబాబు, గోవింద్, మధు పాల్గొన్నారు.




## చెరువు చుట్టూ పేరుకుపోయిన కంప చెట్లను తొలగించిన వార్డు సభ్యులు

**రామన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త**



రామన్నపేట పట్టణంలోని 13వ వార్డు లో ఉన్న వెంకట్రామయ్య చెరువు చుట్టూ అడ్డగోలుగా రోడ్డు అడ్డంగా ఏపుగా పెరిగిన కంప చెట్లను, అలాగే చెత్తాచెదారాన్ని శుక్రవారం ఆ వార్డు సభ్యులు కొమ్ము రామస్వామి ఆధ్వర్యంలో తొల గించారు. పట్టణంలో ఉన్న ప్రధాన చెరువు చుట్టూ పేరుకుపోయిన కంప చెట్లను చెత్తాచెదారాన్ని తొలగించడం ద్వారా కాలనీవాసులకు వెదజల్లుతున్న దుర్గంధం అరికట్టడానికి పనులు చేపట్టినట్లు వార్డు సభ్యులు రామస్వామి ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట 12, 9వ వార్డు సభ్యులు గొరిగె శేఖర్, నోముల అనిత లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు

## నేత్రానంద దాయకంగా సహస్ర కలశ శోభాయాత్ర

**వలిగొండ జనవరి 30 ప్రభాతవార్త:**



నేత్రానంద దాయకంగా సహస్ర కలశ శోభా యాత్ర 1008 మంది మహిళలు కలశాలను ఎత్తుకొని ఆటపాటలతో ఊరేగింపుగా నిర్వ హించారు. శనివారం శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్రం 12వ వార్షికోత్సవ కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా 1008 మహిళలు కలశాలను నెత్తిన ఎత్తుకొని స్థానిక శ్రీ రామచంద్ర దేవాలయం నుండి బయలుదేరి మూసీ నది ఒడ్డున ఉన్న త్రిశక్తి దేవాలయం వరకు దేదీప్యమానంగా శోభయాత్ర నిర్వహించి అనంతరం అమ్మవార్లకు (లక్ష్మీ, సరస్వతి, పార్వతి) అభిషేకం నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి శోభాయాత్రలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శోభాయాత్రలో ఎలాంటి అపశృతులు జరగకుండా స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యువజన మండల ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి.



**ఆత్మకూరు ఎం జనవరి 30 ప్రభాత వార్త.** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా శివాజీ యువజన మండల ఆధ్వర్యం లో గాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ సత్యం అహింస ధర్మాలను ఆయుధాలుగా మలుచుకొని అఖండ భారత వానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడు గాంధీ జి అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ గౌడ్, మాజీ అధ్యక్షుడు కోరేమల్లేష్, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా మాజీ సర్పంచులు జన్నాయి కోడె నగేష్ యాస లక్ష్మారెడ్డి జిల్లాల శేఖర్ రెడ్డి, ఎలగందుల సైదులు బూడిద శేఖర్ బత్తిని ఉప్పలయ్య, యూత్ నాయకులు మల్గా క్రాంతి పబ్బతి సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## శివ భక్తులకు అన్న ప్రసాదం బిక్ష ఏర్పాటు చేసిన ఆలయ చైర్మన్. ఐలయ్య గౌడ్.

**ఆత్మకూరు ఎం జనవరి 30 ప్రభాత వార్త**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివ పూజలు నిర్వహిస్తున్న శివ భక్తులకు అన్న ప్రసాదం ఆలయ కమిటీ చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ్ మనమ్మ బిక్ష నిర్వహించారు శుక్రవారం నాడు గర్భగుడిలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదం చేశారు ఈ కార్యక్రమంలో గుండ గాని కిరణ్ కీర్తి గురు స్వామి అయోధ్య శివ స్వాములు నరసింహ నర్సిరెడ్డి శ్రీశైలం భాగ్యలక్ష్మి ఎలగందుల విజయ్ శ్యాము ఉపేందర్ వెంకటేష్ రాచమల సాయి రాజు విప్లవ్ తదితరులు పాల్గొన్నారు

## గోలి పింగల్ రెడ్డిని కలిసిన నాయకులు



**బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త:** మండలంలోని కొండమడుగు గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ని శుక్రవారం కొండమడుగు గ్రామ నాయకులు పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శివగల ఇస్తారి, మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, గ్రామ పెద్దలు బండమీది జంగయ్య గౌడ్, ఎరుకలి బిక్షపతి గౌడ్, జల్లి అంజయ్య, కడెం జంగయ్య, కడెం అశోక్, శివగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**. ఆత్మకూరు ఎం జనవరి 30 ప్రభాత వార్త..** ఆత్మకూర్ ఎం మండలంలో కూరెళ్ళ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎరకల మణెమ్మ కుటుంబానికి బచ్చు రాధా కిషన్ దంపతులు 5000 ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎరుకల స్వామి గడ్డం అశోక్ నాయకులు కే మహేష్ వి ధనలక్ష్మి నరసింహ ఉప్పల నరసింహ పుట్ట నర్సిరెడ్డి కే మణికుమార్ మల్లయ్య సోదగాని మల్లేష్ భాషయ్య బుర్ర జహంగీర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



**బీబీనగర్, జనవరి 30 ప్రభతవార్త:** ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగివున్న ప్రతికను వెలికి తీసేందుకు దోహద పడతాయని అన్నారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రధానో పాధ్యాయురాలు పి. ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో వేడెక్కిన మున్సిపల్ వార్

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ మహిళ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని టార్గెట్ చేసి ఎన్నికల బరిలో దిగటంతో

## చైర్మన్ పోటీలో అభ్యర్థులంతా నామినేషన్ల దాఖలు

### ఎమ్మెల్యే సతీమణి సహా ఇద్దరు కుమారులు నామినేషన్లు వేసిన వైనం



**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ వార్ వేడెక్కింది. గత కొంతకాలంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పీఠంపై పాగా వేసేందుకు ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచారు. తమ సొంత వార్డులలో రిజర్వేషన్లు మార్పుతో ఇతర వార్డులలో నామినేషన్లు వేసి పోరుకు సిద్ధమయ్యారు. తాము నామినేషన్ వార్డులో అత్యధిక మెజార్టీతో చైర్ పర్సన్ సీటు దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరి స్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో రాజకీయ అనుభవం కలిగిన నేతలు చైర్ పర్సన్ పీఠం దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఆర్థిక రాజకీయ బలాలు కలిగి ఉండటంతో మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం ఎవరిని వరించనుంది అనేది చర్చగా మారింది.మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉన్నాయి. కాగా ఈ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థుల ఎంపిక సంక్లిష్టంగా మారగా కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటికే కొన్ని వార్డుల్లో ఖరారైన అభ్యర్థులతో పాటు ఆశావాహులు నామినేషన్స్ దాఖలు చేశారు. 48 వార్డులలో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు చేయటం గమనార్హం. మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి ఆసక్తికర పోరు మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ కాగా ఎమ్మెల్యే సతీమణి సహా



మున్సిపల్ పోరు ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి 39వ వార్డు (అశోక్ నగర్ ) జనరల్ స్థానం నుంచి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి సతీమణి తన ప్రభుత్వ ఉద్యోగానికి రిజైన్ చేసి 17వార్డు( విద్యానగర్.హౌసింగ్ బోర్డ్) జనరల్ మహిళా స్థానం నుంచి నూకల కవిత, 27వ వార్డు శాంతినగర్ జనరల్ మహిళ, 14వ వార్డు షాబునగర్ జనరల్ స్థానం నుంచి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగర్ నాగలక్ష్మీ భార్గవ్, 2వ వార్డు (తాళ్లగడ్డ చైతన్య నగర్ ) జనరల్ మహిళ స్థానం నుంచి శాగ జయలక్ష్మి జలంధర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. 31వ వార్డు ( బంగారుగడ్డ ) నుంచి చిలుకూరి సుధ బాలకృష్ణ, 4వ వార్డు రాంనగర్, 39, 41 వ వార్డు నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ సతీమణి శిరీష, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ మాతృమూర్తి మిట్టపల్లి శ్రీదేవి 40 వ వార్డు శాంతినగర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు కాగా ఆ పదవిని దక్కించు కునేందుకు అధికార పార్టీ నుంచి గట్టి పోటీ ఉంది. అభ్యర్థులకు రాజకీయ వ్యూహంతో పాటు ఆర్థికంగా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉండటంతో చైర్మన్ పీఠంపై అధికార పార్టీలో హాట్ టాపిక్ నడుస్తోంది. కాగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి 39వ వార్డు అశోక్ నగర్, ఎమ్మెల్యే పెద్ద కుమారుడు బత్తుల సాయి ప్రసన్నకుమార్ 40 వ వార్డు శాంతినగర్, చిన్న కుమారుడు బత్తుల ఈశ్వర్ గణేష్ కుమార్ 28 వార్డు సీతారాంపురం నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డుల్లో 93020 వేల ఓట్లు ఉండగా ఓటర్లు ఎవరి ఆశీర్వదిస్తారనేది వచ్చే నెల 13న తేలనుంది.




## బోధనలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### ఎస్ సీ ఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్



**మాడుగులపల్లి, జనవరి 30 ప్రభాత వార్త** మాడుగులపల్లి కాంప్లెక్స్ పరిధిలో రెండు రోజులుగా, ఉపాధ్యాయులకు (ఎఫ్ఎల్ఎస్ )ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ. (ఎఫ్ఎల్ఎన్) ఫౌండేషన్ లీటరసి అండ్ న్యూమరసీ లపై, గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ పై, శుక్రవారం ఆకస్మాతుగా సందర్శించిన. స్టేట్ కౌన్సిల్ అఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ) రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్. ఉపాధ్యాయులకు విద్యాబోధనలో పాటించాల్సిన తగు జాగ్రత్తలపై, అంశాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వారి వెంట జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్ష పతి,కోర్స్ డైరెక్టర్,కన్నెకల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కార్లోస్,రిసోర్స్ పర్సన్స్ ముక్కపాటి శ్రీనివాస్, సయ్యద్ రావుఫ్, వేణుగోపాల్ రెడ్డి, గౌతమి తదితరులున్నారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

మాడుగులపల్లి, జనవరి 30 ప్రభాత వార్త

యువతలో,శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుటకు, మట్టిలోని మాణిక్యలను వెలికి తీయుటకు తెలంగాణ స్పోర్ట్స్ ఆథారిటి, జిల్లా స్పోర్ట్స్ అథారిటి నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, సీ ఎం కప్ 2025 26 సెకండ్ ఇన్నింగ్స్ లో భాగంగా, శుక్రవారం మండల కేంద్రంలోని సేవంత్ డే పాఠశాల లో నిర్వహించిన, మండల స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి, స్థానిక ఎంపిడిఓ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్, కన్నెకల్ పీడీ యుగేందర్ రెడ్డి, ఆగమోత్కూర్ పి డి గురువయ్య,సేవంత్ డే పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ జాన్ డేవిడ్,వివిధ పాఠశాలల విద్యార్థులున్నారు.

## వార్డుపై గులాబీ జెండా ఎగరవేస్తాం

### ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం

### బిఆర్ఎస్ అభ్యర్థి కమటాల స్వరూప మణిదీప్

**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 42వార్డులో గులాబీ జెండాను ఎగురవేస్తామని బీ ఆర్ఎస్ అభ్యర్థి కమటాల స్వరూప మణిదీప్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లా డారు. గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర నాయకులు యువ నేత నల్లమోతు సిద్ధార్థ నాయకత్వంలో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటామని చెప్పారు.



మాజీ వార్డ్ కౌన్సిలర్ చీదళ్ల సత్యవేణి శ్రీనివాస్ సహకారంతో వార్డు ప్రజలకు తమ సేవలను కొనసాగిస్తామని చెప్పారు. ఇప్పటికే వార్డు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న తమను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు

## ముగిసిన నామినేషన్ల పర్వం

### భారీగా నామినేషన్లు ..48వార్డులకి 507 నామినేషన్లు





**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికల తొలి అంకం ముగిసింది. ఈ నెల 28న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించగా, మూడు రోజుల పాటు ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 48 వార్డులకు గాను మొత్తం 327 మంది అభ్యర్థులు 507 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల పర్యవేక్షకులు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. పార్టీల వారీగా దరఖాస్తులు ఇలా: ఏ ఏ పి 5, బీజేపీ 56, బీ ఎస్పీ 5, సీపీఐఎం 11, కాంగ్రెస్ 213, ఎం ఐ ఎం 1, బీ ఆర్ ఎస్ 139, టీడీపీ 2, స్వతంత్ర 56, ఇతర పార్టీ ల తరఫున 19మంది కలిపి మొత్తం 327 మంది 506 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా చివరి రోజు నామినేషన్ల స్వీకరణ తీరును స్టేట్ ఎలక్షన్ అబ్జర్వర్ రమేష్ ప్రత్యేకంగా పరిశీలించారు. శనివారం దరఖాస్తుల పరిశీలన (స్క్రూటినీ) అనంతరం ఆదివారం పోటీలో నిలబడే అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు.

## క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

### సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** క్రీడలతో శారీరక మానసిక దృఢత్వంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీలలో విద్యార్థులు పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ ధర్మానాయక్, పిడిలు బాల్తి వెంకట రత్నం, సైదులు, బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, పిఈటిలు శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య, షాహిద్, అనిల్,కిరణ్, శోభారాణి, మనోహరి, అరుణ శ్రీలేఖ, సావిత్రి సతీష్, ఇందిర, వినోద తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డని అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** వి ం ా ్య ల ג ా ఢ్ మున్సిపాలిటీ 21వ వార్డు బాపూజీ నగర్ నుండి జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భూపతి విజయలక్ష్మి వేణు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ నగర్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాననీ, మీ అందరి ఆశీస్సులు నాపై ఉండాలని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే బాపూజీనగర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జ్ పవన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం పట్ట ణంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న గాంధి విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య, వాసవి క్లబ్ నాయకు లు పూలమాల లు వేసి గాంధీ కీ నివాళు లు అర్పించారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి స్థానికులకు పులి హోర ను అందించారు. గవర్న మెంట్ హాస్పిటల్ లోని రోగుల కు దివంగత వరగాని రాముల మ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమా రుడు శ్రీనివాసరావు ధర్మపత్ని మంజుల లు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నరసింహా రావు రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నర సింహారా వు, మాశెట్టి అనంత రాములు గుండా రమేష్, బచ్చు రామారావు, వాసవి క్లబ్ జెడ్ సి కరాల పాటి పాపారావు, అధ్య క్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధా న కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వ ర్లు కోశాధికారి కాళంగి నరసిం హారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సీ పోలిశెట్టి



ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, అధ్యక్షురా లు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంక టేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వె చ్చా శ్యామల మాధవ్, కోశాధి కారి ఆరేటి వెంకటలక్ష్మి ఆర్ ఎస్ ఉప్పల రాము, డాక్టర్లు నరేష్ ప్రవీణ్ కుమార్, దాస నాగేశ్వ రావు చేపూరి లక్ష్మణ్ బూరుగు శ్రీనివాసరావు వర్తక సంఘం అధ్యక్షులు నీరుమళ్ళ నరసింహా రావు, కామిశెట్టి శేఖర్ దయాకర్ సతీషు చిరంజీవి గణేషు, గెల్లీ కొండలరావు, మధుసూదన్ రావు అనంత రాములు, అత్తు లూరి నరసింహారావు గుడిపాటి ప్రవీణ్, చేపూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## జి రామ్ జి బిల్లు రద్దు చేసి ఉపాధి హామీ ని కొనసాగించాలి

**వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు**



**నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త** యూపీఏ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగిస్తూ జి.రామ్ జి బిల్లును రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి రామ్ జి బిల్లు రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నదని గత ప్రభుత్వాలు చేసిన అన్ని చట్టాలు తిరగతోడుతున్న దని బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వారి స్థానములో నాలుగు కోడ్ లను తీసుకువచ్చిందని గతంలో లాగే జాబ్ కార్డు ఉన్నవారికి రెండు వందల రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం ఇవ్వాలని ఇప్పుడు తెచ్చిన కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40 భరించాల్సి వస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం 10 కూడా భరించే పరిస్థితులు లేనందున తక్షణమే జి రామ్ జి చట్టాలని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకల రాజు శ్రీను సోమగాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధే ధ్యేయం

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త**



హుజూర్ నగర్ మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ షేక్ నాజియా పాషా శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 15 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మతుల్లా, ఉప సర్పంచ్ ఆదినారాయణ, తోట బిక్షం, జాని మియా, షేక్ మోలానా, వెంకటరమణ , వెంకట నరసమ్మ, తోట కోటేశ్వరరావు, సయ్యద్ మీరస, జానీ బేగం, సన్నిధి వెంకట నరసయ్య , తోట కోటేశ్వరరావు , కడియం వెంకటేశ్వర్లు , రబ్బానీ, వేణుగోపాలు, తోట కోటేశ్వరరావు , ఇబ్రహీం , అబ్దుల్లా , నాగరాజు, గల్లా నాగయ్య , నాగరాజు, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

**గరిడేపల్లి, జనవరి 30, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలు మధ్య అర్చకులు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ వెంకటేశ్వర స్వామిని పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సిరెడ్డి, మాజీ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్, ఆలయ అర్చకులు సుదర్శన శ్రీనివాసచార్యులు, సుదర్శన ఫణి ఆచార్యులు, సుదర్శన రాజన్ ఆచార్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.జె.పి అభ్యర్థులు వీరే

**15 స్థానాలలో బిజెపి పోటీ**

**నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపల్ పోరులో బిజెపి పార్టీ అన్ని స్థానాలలో నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డిలు అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో మున్సిపాలిటీ లోని 15 వార్డులకు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. 1వ వార్డు కు రూపవత్ వెంకటేష్, 2వ వార్డుకు చేపూరి కృష్ణవేణీ, సట్టు రమ్య, 3వ వార్డు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, 4వ వార్డు రూపానీ సైదమ్మ, 5వ వార్డు కడారి ఎల్లయ్య, 6వ వార్డు కొణతం నాగిరెడ్డి, 7వ వార్డు బోనగిరి నాగమణి, 8 వ వార్డు దేవిరెడ్డి జయమ్మ, 9వ వార్డు నకిరెకంటి సైదులు, 10వ వార్డు నందిపాటి అనసూరమ్మ, 11వ వార్డు కాలం శైలజ, 12 వ వార్డు కొప్పు లక్ష్మీనారాయణ, 13 వ వార్డు పురిమిళ్ళ రామ్మూర్తి, చెన్నోజు సంజీవాచారి, 14వ వార్డు కాల్వ ఇంద్రజ, 15వ వార్డు తాళ్ళ నరేందర్ రెడ్డి లు నామినేషన్లు దాఖలు చేశారు







## ఘనంగా జాతిపిత వర్ధంతి

**నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త**



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని నేరేడుచర్లలో శుక్రవారం వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు నీల రామ్మూర్తి ప్రధాన కార్యదర్శి చెరుకు రాము కోశాధికారి చారు గుండ్ల వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య వాసవి సభ్యులు కందిబండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ ఊటుకూరు నటరాజు ఉప్పల పుల్లయ్య జూలూరు అశోక్ తాళ్లూరు శ్రీనివాస్ భువనగిరి అంజయ్య వజ్రం పెద్ద వెంకటేశ్వర్లు చెక్కా లక్ష్మణ్ పోతుగంటి రవి మధు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

**మేళ్ళచెరువ జనవరి 30 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీదుర్గాదేవి శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మవార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కందిబండలో శ్రీచెన్నకేశవస్వామి గ్రామోత్సవం

**మేళ్ళచెరువుజనవరి 30 ప్రభాతవార్త:** మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మేళ తాళములతో భజనకోలాటములతో స్వామివారి



అమ్మవారి గ్రామోత్సవం, కథోత్సవకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆరుపండ్ల విభాగం ఎద్దుల సందెములు, బండిలాగే ఎద్దుల పందెములు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, ఆలయ చైర్మన్ బూడాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, కేశవాచార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్ష్మి వెంకటాచారి, దేశబోయిన లక్ష్మీనారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

**ఆరు ట్రాక్టర్లు, ఆరుగురు డ్రైవర్లు పట్టివే త**

**రాజాపేట, జనవరి 30, ప్రభాతవార్త**

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ పరిధిలో అక్రమంగా వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 29న, మధ్యాహ్నం 3:00 గంటలకు రఘునాథ పు రం గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల గణేష్ పోలీసులకు వ్రాతపూర్వక ఫిర్యాదు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో తాను విధులు నిర్వర్తిస్తున్న సమయం లో రఘునాథపురం గ్రామ సమీపంలోని వాగులో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని విశ్వసనీయ సమాచారం అందిందని ఆయన పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే గణేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పల్లెపాటి నర్సింహులుతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ వాగులో ఆరు ట్రాక్టర్లు ఇసుకను నింపుకుంటూ ఉండటం గమనించారని, వెంటనే వాటిని అదుపులోకి తీసుకుని డ్రైవర్లను అనుమతి పత్రాలు చూపించాలని కోరగా, ఎవరూ సరైన అనుమతులు చూపలేకపోయారని తెలిపారు. పోలీసుల విచారణలో డ్రైవర్లు తమ వివరాలను వెల్లడించిన ప్రకారం అందులో బాల్దె సిద్దులు, ఎర్ర కార్తిక్, జంగిలి ప్రవీణ్, వడ్లకొండ పరమేష్, గుజరాతి శ్రీరామ్, కొమ్ము మనోజ్ లుఅనే ఆరుగురు డ్రైవర్లు ఉన్నట్లు తేలింది.



వీరంతా స్వరాజ్ కంపెనీకి చెందిన ట్రాక్టర్లతో అక్రమంగా వాగు ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించారు., డ్రైవర్లు పరమేష్, శ్రీరామ్, మనోజ్ లు తమ ట్రాక్టర్ యజమానులైన మధు, శ్రీకాంత్, ఉమామహేష్ ఆదేశాల మేరకే ఇసుక రవాణా చేస్తున్నామన్నారు. ఇసుకతో నిండిన ట్రాక్టర్లను, డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, ప్రభుత్వ అనుమతి లేకుండా వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్యదర్శి గణేష్ కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గాంధీజీ కన్న కలలు నెరవేర్చాలి

**రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మా గాంధీజీ కన్నకలలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, దేశాభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలని ఆయన చెప్పిన మాటలు అక్షర సత్యాలని రాజాపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేట లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా మండల యువజన సంఘం అధ్యక్షులు నంగునూరు రాజు నారికేళ సమర్పణ చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా నమిల కేదారి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథులు మాజీ ఎంపీటీసీ బల్ల దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ లు మాట్లాడుతూ ప్రపంచానికే మహాత్మా గాంధీ జీవితం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరెని నవీన్ కుమార్, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్, దప్పు రాజు, మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ బెజుగం శ్రీనివాసులు ఇమ్మడి నర్సింలు పుల్లూరు శ్రీనివాసులు ఉప్పల శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్ గంగిశెట్టి రాజు ఉప్పల రమేష్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు, ఏఎన్ఎం అనిత తదితరులున్నారు. ఈ సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వర్ధంతి సందర్భంగా మౌనం పాటించి, ఆశయ సాధన కోసం పాలుపంచుకుంటామని నినాదాలు చేశారు.

**రఘునాథపురంలో ....** మండలం



రఘునాథపురం గ్రామంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షులు రాజపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్యులు గ్రామంలోని పెద్దలు నాయకులు వివిధ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

## పెద్దపులి కోసం గాలింపు చర్యలు

**తుర్కపల్లి ,జనవరి 30 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలంలో గత వారం రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. శుక్రవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వాసాలమర్రి గ్రామాల వద్ద మధ్య ఉన్న ఫారెస్ట్ లో ఫారెస్ట్ అధికారులు పెద్దపులి కోసం గాలింపు చర్యలను చేపట్టారు .ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గురువారం ఉదయం దత్తాయి పల్లి గ్రామం నుండి తిరుమలపురం మీదుగా కొండాపురం వరకు పెద్దపులి అడుగులు కనిపించాయని ,ఆ తర్వాత కనిపించడం లేదని అన్నారు. రెండు రోజులు నుండి అటవీశాఖ అధికారులు మొత్తం గాలింపు చర్యలను చేపట్టినట్లు తెలిపారు. కొండాపురం అనంతరం శ్రీనివాసపురం, ధర్మారం తర్వాత సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి అతిపెద్ద ఫారెస్ట్ లోకి వెళ్లి ఉండవచ్చని అన్నారు .రెండు మూడు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన ఫారెస్ట్ అధికారులకు ,పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శాలిని, బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త :**



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేట నుండి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బహదూర్‌పేటలో పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,వట్టిపల్లి మొగిలి మల్లయ్య, కుండే సంపత్, పిలిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు నివారణ కోసం సామూహిక ప్రతిజ్ఞ

**రాజాపేట జనవరి 30 ప్రభాతవార్త**

అంతర్జాతీయ కుష్టు నివారణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజ్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత ఆశా వర్కర్ లక్ష్మీప్రసన్న, ఉప సర్పంచి నమిల కేదారి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బల్ల దామోదర్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరెని నవీన్ కుమార్, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్, దప్పు రాజు, మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ బెజుగం శ్రీనివాసులు ఇమ్మడి నర్సింలు పుల్లూరు శ్రీనివాసులు ఉప్పల శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్ గంగిశెట్టి రాజు ఉప్పల రమేష్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు, ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్ లక్ష్మీప్రసన్న తదితరులున్నారు.

## మల్లగూడెం కు రేషన్ షాప్ మంజూరి కోసం వినతి

**రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త**

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి రేషన్ షాప్ మంజూరి చేయాలని కోరుతూ శుక్రవారం సర్పంచి జెన్నపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం వార్డు సభ్యులు, గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు అందజేశారు. గ్రామంలో సుమారు 500 మంది జనాభా ఉన్నప్పటికీ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాముకుంట గ్రామంలోని చౌక ధర దుకాణం నుండి బియ్యం తెచ్చుకుంటున్నట్లు , రోడ్డు సరిగ్గా లేకపోవడం వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గొడుగు రాజు ఉపసర్పంచి రెడ్డబోయిన కవిత రాజు, కనకయ్య, రవీందర్ రెడ్డి, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.




## నామినేషన్ స్వీకరణ కేంద్రం పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్

**ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త:**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల భాగంగా శుక్రవారం ఎలక్షన్ అబ్జర్వర్ ఎం. శ్రీనివాస్ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఆర్వోలు, ఏఆర్వోలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ జగన్మోహన్ , ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో బహదూర్‌పేట అభివృద్ధి చేస్తా

**ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంగిడి ఆంజనేయులు కోరారు. తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం 6వ వార్డు బహదూర్‌పేట కార్యాలయం నుండి భారీ జనసమీకరణతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా బహదూర్‌పేటలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. బహదూర్‌పేటను ఆలేరు మున్సిపాలిటీ నుంచి విడదీసి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరే వరకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇదే చివరి కౌన్సిలర్ ఎన్నికలు కావాలని అభిప్రాయపడ్డారు. తన ఎన్నికల గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, కుళ్ళ నర్సింహులు,సిద్దులు, వట్టిపల్లి రాములు లక్ష్మణ్,పర్సి నరేష్, ఉతా పవన్, గజరాజు ప్రకాష్, శివ కుమార్,కర్రే సత్తయ్య, సారయ్య, అబ్బులు, మహిళా లు వట్టిపల్లి కవిత, కర్రే సత్తమ్మ, వస్పరి యాదమ్మ పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

**తుర్కపల్లి, జనవరి 30 ప్రమాద వార్త**



తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపును నిర్వహించారు. సర్పంచ్ తునికి లక్ష్మీ రామ్ రెడ్డి మాట్లాడుతూ క్యాంపులో భాగంగా ప్రతి వార్డులో పరిశుభ్రత, అవేర్నెస్, మెడికల్ క్యాంపు, ప్లాంటేషన్, కాంపిటీషన్, ఇంటింటి సర్వే అని నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రామంలో ఏడు రోజుల పాటు గ్రామంలో ఉంటూ గ్రామీణ ప్రజలతో మమేకమై ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక టీం తో అవగాహన సదస్సు, క్లీన్ అండ్ క్లీన్ ప్రోగ్రాంలో భాగంగా పరిశుభ్రతపై గ్రామ ప్రజలతో సదస్సును నిర్వహిస్తానని, గ్రామంలో ప్రజల జీవనశైలి పై సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై మెడికల్ క్యాంపు, విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు , ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు ,వార్డు సభ్యులు మన్నే మహేష్ నల్ల మహేష్ కనకరాజు నాగరాజు అనురాధ మాజీ సర్పంచ్ గోవిందు చారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ హెచ్ఎం సత్యం, ఏవో తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి రాంకుమార్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు పరశురాం,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అవగాహనతో కుష్టి వ్యాధి నివారణ

తుంగతుర్తి. జనవరి 30. ప్రభాత వార్త

అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టు వ్యాధిని కొంతవరకు నివారించుకోవచ్చునని వైద్య అధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తుంగతుర్తి, అన్నారం



గ్రామాల్లో వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో ప్రజలకు స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలు కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్, అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు విజయ్, కుమార్, మోనిక, భూమిక, సరిత, బైన రమ్య , ఏ ఎన్ ఎం లు భారతి, స్వప్న, రజిత, కమల, స్వాతి, రూప, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, నరసింహా చారి, యాదగిరి ఆరోగ్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడం హేమమైన చర్య

తుంగతుర్తి. జనవరి 30. ప్రభాత వార్త

చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన ప్రజా నేతపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మండిపడ్డారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారణకు పిలవడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలన లో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కెసిఆర్ ను టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గ పూరితమైనదని అన్నారు. అభిమాన నాయకులు కెసిఆర్ పై నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారని, కెసిఆర్ ను ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకుడి పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, దొంగరి శ్రీను, మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, గోపగాని రమేష్, గోపగాని శ్రీను, అన్నారం కొత్తగూడెం రావులపల్లి సర్పంచులు కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మెడ్డుల రమేష్, చింతకుంట్ల మనోజ్, నాయకులు మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, కడారి దేవదాసు, సింహాద్రి, కొండగడుపుల వెంకటేష్, మట్టిపెల్లి వెంకట్, గడ్డం సోమేష్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యువత ప్రతిభ వెలికితీయడమే లక్ష్యం -

### జాజిరెడ్డిగూడెంలో సీఎం కప్ ప్రారంభం

జాజిరెడ్డిగూడెం, జనవరి 30 (ప్రభాత వార్త):

యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలనే దృక్పథంతో శుక్రవారం సీఎం కప్ 2వ ఎడిషన్ మండల స్థాయి క్రికెట్ పోటీలను జాజిరెడ్డిగూడెం



మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ బాలునాయక్, ఎంపీవో గోపీ, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, సూర్యనాయక్ తండా సర్పంచ్ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ జలంధర్, పి.ఎ.సి.ఎస్ సభ్యులు, అర్వపల్లి దేవాదాయ కమిటీ సభ్యులు, మండలంలోని పి.ఇ.టి లు పాల్గొన్నారు.

## 7వ వార్డులో నామినేషన్ దాఖలు చేసిన సుంకరి జనార్ధన్

తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారంనాడు 7 వార్డు అభ్యర్థిగా సుంకరి జనార్ధన్ నామినేషన్లను దాఖలు చేశారు 7వ వార్డు బీసీ జనరల్ కు కేటాయించడంతో 7వ వార్డు



బరిలో పోటీలో ఉన్నందున నామినేషన్ల అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చింది అని అన్నారు 7వ వార్డు అభ్యర్థిగా పోటీలో నిలబడే అవకాశం కల్పించిందని 7వ వార్డు సభ్యులు నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 7వ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా నేను ముందుంటానని ఆయన చెప్పారు ఆయనతోపాటు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకపల్లి కొండల్ రెడ్డి బత్తుల శ్రీనివాస్ సురేష్ హీర్ నాయక్ నాయకులు కార్యకర్తలతో కలిసి నా మునిసెలను దాఖలు చేశారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో

తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయం లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలకు జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను సూర్యాపేట జిల్లా ఆర్ డివో వేణుమాధవ్ రావు పరిశీలించారు. వారితో మున్సిపల్ కమిషనర్ రిటర్నింగ్ అధికారి రాంచంద్రరావు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, సీఐ నాగేశ్వర్ రావు, ఆర్ ఐ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ గా అంబేద్కర్.

తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 15వ వార్డ్ నెంబర్ గా కందుకూరి అంబేద్కర్ శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు 15వ వార్డు



సభ్యులు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 15వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు నేను విద్యార్థి దశ నుండే పోరాటాలు చేసిన వ్యక్తినని చెప్పారు ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ ఇదే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్నో విధాలుగా కృషి చేశానని చెప్పారు ప్రస్తుతము యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నానని గతంలో విద్యార్థులకు అండగా ఉన్నానని ఆయన తెలిపారు దాంతోపాటు పార్టీ అధిష్టానం మేరకు అన్ని విధాలుగా అవార్డును అభివృద్ధితోపాటు కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ముందుంటానని ఆయన తెలిపారు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని చూసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు.

## కుష్టు రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలి

నూతనకల్ జనవరి 30. ప్రభాత వార్త...

కుష్టు వ్యాధి రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాధి కలిగిన వ్యక్తులపై వివక్ష చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే స్థానిక ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వ్యాధిని గుర్తించి నిర్ధారణ అయితే బహుళార్థక ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని వివరించారు. ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ సి హెచ్ వో లావుడ్యు చరణ్ నాయక్ ఉపాధ్యాయులు సూపర్వైజర్ చిన్ని వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు ఉన్నారు.



## వి బి గ్రామ్ జి పథకంతో పల్లెల ఆర్థిక చిత్రపటాలు మార్పు.... కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి.



. రాజాపేట, జనవరి 30 ప్రభాతవా

భారత ప్రధాని మోడీ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఆర్థిక చిత్రపటం మార్పు కోసం అమలు చేయనున్న విబి గ్రామ్ జి పథకం పల్లె ప్రజల వరప్రదాయని అని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం చిన్న మేడారం సమీపంలో రాజాపేట సర్పంచి కోయ మధు ఏర్పాటుచేసిన విందులో హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి పల్లె ప్రజల శ్రేయస్సు కోరుతున్న మోడీ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ విబి గ్రామ్ జి పథకాన్ని కూడా తప్పు పట్టడం హేయమైన చర్య అన్నారు. పథకాలు పేదరికం నిర్మూలించలే విధంగా ఉండాలని నిర్మించే విధంగా ఉండకూడదని మోడీ సిద్ధాంతం లో భాగంగా ఈ పథకం అమలులోకి వచ్చిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాస్,రాజపేట సర్పంచి కోయ మధు, మాజీ పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, రాయపేట మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి నిండు భగవాన్ రెడ్డి, బీరు సురేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



తుర్కపల్లి, జనవరి 30 ప్రమాద వార్త

ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసులు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని అన్నారు .మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మారి కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా వారి యొక్క చట్టాలను కాలరాస్తున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ మండల అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, మండల నాయకులు పోతరాజు సత్యనారాయణ ,కోట ఆంజనేయులు, మహేష్ ,తోటి మల్లయ్య, గడ్డమీది లక్ష్మి, ఈదుల కంటి పోచమ్మ, తలారి మాధవి ,సుశీల పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్, జనవరి 30, ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటా నికి పూలమాల వేసి ఇవాళ అర్పించారు. ఈ కార్యక్ర మంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు జీవిలిక పల్లి రాములు, ఆటో యూనియన్ అధ్యక్షులు రేగు నరసింహులు, పాల సంఘం చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొల్లూరి బిక్షపతి, రేగు విట్టల్, బాల్ద సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలనామినేషన్లు 95

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 30

నందికొండ మున్సిపాలిటీలో 95నామినేషన్లు వచ్చినట్లు నందికొండ మున్సిపల్ కమిషనర్,.. ఏ అశోక్ రెడ్డి తెలిపారు. రెండవ రోజు గురువారం రోజు 33 నామినేషన్ ఏయగా మూడవరోజు శుక్రవారం రోజు గురువారము 95 నామినేషన్లు దాఖలు అయ్యాయి మొత్తం 128 నామినేషన్లు వచ్చాయి ఇందులో 10.ఇండిపెండెంట్ ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 30 బి ఆర్ ఎస్ పార్టీ37 అభ్యర్థులు బిజెపి12 అభ్యర్థులు. ఇతరులు నలుగురు ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరు నామినేషన్ దాఖలు చేసినట్టుగా తెలిపారు

## వికలాంగుడు కన్నయ్యకు ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నాంపల్లి,జనవరి30,ప్రభాతవార్త:

నాంపల్లి మండలం దేవత్‌పల్లి గ్రామానికి చెందిన ముదిగొండ కన్నయ్య కాలులేక ఇబ్బంది పడడం చూసి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాదయాత్రసందర్భంగా ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.హామీలో భాగంగా జిల్లా అధికారులచే మాట్లాడి బాధితుడు కన్నయ్యకు బ్యాటరీ ట్రై సైకిల్ ఇప్పించి,శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవత్‌పల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు అయినటువంటి ముదిగొండ కన్నయ్యకి ఒక కాలు లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆయన తనకు కలిసిన సమయంలో అతని యొక్క ఇబ్బందులను చూసి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ట్రై సైకిల్ ని ఇప్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వం వికలాంగులకు అందజేసేటటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,వాటి ద్వారా కొంత మేలు జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారికి కన్నయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిపి కార్మికులకు బకాయి బిల్లు చెల్లించాలి



నాంపల్లి,జనవరి30,ప్రభాతవార్త:

నాంపల్లి మండలం దామెర గ్రామంలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమోళి గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని,కొత్త పాలకవర్గం స్పందించి తక్షణమే మూడు నెలల పెండింగ్ జీతాలను ఇవ్వాలని అయన అన్నారు.ఏళ్ల తరబడి చాకిరీచేసిన సరిగ్గా నెలకు వచ్చే వేతనం కూడా రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కొత్త సర్పంచులు గ్రామపంచాయతీలో ప్రభుత్వాలకు కార్మికుల సమస్యను తెలియజేసి వచ్చే విధంగా చర్య తీసుకోవాలని వారన్నారు లేని పక్షంలో వారం రోజుల తర్వాత ధర్నాకు దిగుతామని వారు అన్నారు.దామెర,నవ్వులగూడెం గ్రామాలలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలు వేయడం జరిగింది.దామర గ్రామ కన్వీనర్‌గా వచ్చిన బోయిన లక్ష్మణ్,కో కన్వీనర్‌గా పూదరి రమేష్‌లను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు వెంకటయ్య, శంకర్,అలివేలు,శంకరమ్మ,సబిత,హుస్సేన్ బి,జ్యోతి,రాములమ్మ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారానికి మంత్రి దామోదర కు కృతజ్ఞతలు

మర్రిగూడ జనవరి 30 ప్రభాతవా ర్త:



ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టులోని రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రల న్యాయమైన సమస్యల పరిష్కారానికి సహకరించిన గౌరవ వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ కి ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య మిత్రలు తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 18, 2024న రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టగా, ఆగస్టు 20, 2024న మంత్రి యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించి విధుల్లోకి చేరినట్లు తెలిపారు. మంత్రి గారి హామీ మేరకు ఆరోగ్య మిత్రలకు డీ.ని.వీ డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ స్ట్రెంత్ కల్పించడం, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయడం, సాధారణ సెలవులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఆరోగ్య మిత్రలను ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని, ఖాళీలను భర్తీ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమార్, సుమన్, కిషోర్, రత్నం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం



చింతపల్లి,జనవరి30,ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని ఆర్యవైశ్య సంఘం చింతపల్లి మండల అధ్యక్షులు వందనపు ఆంజనేయులు అన్నారు.శుక్రవారం గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన అహింసా మార్గంలో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీకే శ్రీను,సముద్రాల నగేష్,ఆగిరు రవి, శ్రీను,కిషోర్,చెట్లపల్లి ప్రసాద్,కొక్కల నారాయణ,ప్రవీణ్, స్రవంతి రమేష్,శ్రీకాంత్,లక్ష్మి ‍ృ నారాయణ,జంగయ్య,వెన్నం శేఖర్,మంచన శ్రీను,సుధాకర్,యాదయ్య,ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చల్లూరు మేళాలో దూడ వద్దను అడ్డుకున్న పోలీసులు.. .. జ్ఞాన్ ఫౌండేషన్ జంతుక్షేమ సంస్థ కృతజ్ఞతలు....

.. రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్లూరు గ్రామంలో జరుగుతున్న మేళా సందర్భంగా గురువారం వారం రాత్రి ఒక చిన్న దూడను వధించడాన్ని నిరోధించడంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం త్వరగా స్పందించినందుకు జంతు సంక్షేమ సంస్థ, జ్ఞాన్ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపారు. వందలాది మంది ప్రజలు గుమిగూడిన మేళా స్థలానికి ఆనుకుని ఉన్న సరస్సు దగ్గర ఒక చిన్న దూడను వధకు సిద్ధం చేస్తున్నట్లు జంతు కార్యకర్తల నుండి విశ్వసనీయ సమాచారం అందిందగా, ఇప్పటికే ఒక పందిని వధించారని, మరొక చట్టవిరుద్ధమైన చర్య జరగబోతున్న సమయంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని దూడను రక్షించి, చట్టవిరుద్ధమైన చర్య జరగకుండా నిరోధించింది. జ్ఞాన్ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతను తెలిపారు. తెలంగాణ గోవధ నిషేధం, జంతు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం, పరిస్థితులతో సంబంధం లేకుండా, ఆవు, దూడను వధించడం, బలి ఇవ్వడం ఖచ్చితంగా నిషేధించబడిందని చెప్పారు

# ముగిసిన నామినేషన్ల ఘట్టం....

## 90 నామినేషన్లు దాఖలు

**నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త** మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగానేరేడుచర్ల మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికలకు మొత్తం 90 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డుల కుగాను తొలి రోజు ఒక్క నామినేషన్ రెండవ రోజు 37 నామినేషన్లు దాఖలు కాగా చివరి రోజు శుక్రవారం 52 నామినేషన్లు దాఖలయ్యాయి. 1వ వార్డుకు 4 నామినేషన్లు , 2 వ వార్డు 6, మూడవ వార్డుకు 7, నాలుగవ వార్డుకు 6, ఐదవ వార్డుకు 4, ఆరవ వార్డుకు 7,ఏడవ వార్డుకు 8, ఎనిమిదవ వార్డుకు 5, 9వ వార్డుకు 4, పదవ వార్డుకు 4, 11వ వార్డుకు 5, 12వ వార్డుకు , 8, 13వ వార్డుకు 6 , 14వ వార్డుకు 9 , 15వ వార్డుకు 7 నామినేషన్లు దాఖలు అయ్యాయి, బిజెపి పార్టీ నుండి 18 మంది, సిపిఐ ఎం నుండి 4, కాంగ్రెస్ పార్టీ నుండి 33 , బిఆర్ఎస్ పార్టీ 19 , టిడిపి పార్టీ 1 , ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీ నుండి 2 , ఇండిపెండెంట్ 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అత్యధికంగా 14 వ వార్డులో 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి

# ప్రశాంతంగా ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నిక

హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 30, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల బార్ కౌన్సిల్ కార్యవర్గ నియామకానికి శుక్రవారం హుజూర్ నగర్ లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి అంబటి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్ నగర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ లో 85 మంది పురుషులు, 7 మంది మహిళ న్యాయవాదులు మొత్తం 92 మంది న్యాయ వాదులు ఓటు హక్కును కలిగి ఉండగా వారిలో 92 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోవటంతో నూటికి నూరు శాతం ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు. పోలింగ్ పర్యవేక్షకులుగా నియమించబడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్ ల పర్యవేక్షణలో జరిగిన ఈ పోలింగ్ ప్రక్రియకు తమకు పూర్తిగా సహకరించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రామాలయంలో అధ్యయనోత్సవాలు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణు గోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో అధ్యయనోత్సవా ల లో భాగంగా శుక్రవారం ఉదయం పల్లకి సేవ, ఆయుర ప్రబంధ సేవ, చతుర్వే ద, గీతా రామాయణ, భాగవత ద్రవిడ వేద పారాయణం అలాగే సాయంత్రం పరమ పదోత్సవం అనంతరం నీరాజనం మంత్ర పుష్ప ములు, తీర్థ ప్రసాద విని యోగం నిర్వహించారు. శనివా రం స్వామి అమ్మ వార్లను పెళ్లి కుమారుడు, కుమార్తెలుగా ముస్తాబు చేసి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకువెళ్లి పట్ట ణ పరిధిలోని ఫనిగిరి గట్టు వద్ద కు చేరుస్తారు. తదుపరి ఆల య బ్రహ్మోత్సవాలు ప్రారంభమ వుతాయని ఆలయ కార్యనిర్వా నాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమం లో స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసచార్యులు, ప్రధాన అర్చకులు నల్లార్ చక్రవర్తుల బదరి నారాయణ చార్యులు, జగన్నాథచార్యులు రంగభట్ట రాచార్యులు, నరసింహచార్య లు, భాస్కరాచార్య లు మురళీ కృష్ణమాచార్యులు, కోటా సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్, పొనుగు పాటి అశోక్, వెంకటేశ్వ రరావు, కాంతయ్య, పశ్య పిచ్చ మ్మ, వెన్న పద్మ, భారతమ్మ అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

మఠంపల్లి. జనవరి 30 ప్రభాతవార్త.



మండలంలోని బకమంతులగూడెం తిరుపతమ్మ స్వామి దేవాలయం సమీపంలో ప్రధాన రహదారి పక్కన విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది దీనికి సంబంధించి స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం వృత్తి రిత్యా లారీ డ్రైవర్ కావడంతో లారీ కి వెళ్ళాడు భార్య పనుల నిమిత్తం మఠంపల్లి రాగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఇంట్లో మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ఇంట్లో ఉన్న లక్ష, 50 వేల రూపాయలు ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి మంటలకు ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోయింది ఇంటికి చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాము పేద కుటుంబానికి చెందిన వారి మనీ ఇంట్లో ఉన్న డబ్బులు సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని నాలుగు లక్షల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దొంతి రెడ్డి పద్మ

హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త :



హుజూర్నగర్ పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన బి ఆర్ఎస్ పార్టీ మహిళా నాయకు రాలు మాజీ కౌన్సిలర్ అభ్యర్థి దొంతి రెడ్డి పద్మ శుక్రవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో హుజూర్ నగర్ క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దొంతి రెడ్డి పద్మకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశా మని అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధా న్యత ఇస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, గూడెపు శ్రీనివాస్ మధిర ప్రతాపరెడ్డి, చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, దాస నాగేశ్వరరావు, జెఎస్డి సైదులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

## మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండా నరేందర్ రెడ్డి



**భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాత వార్త** మున్సిపల్ ఎలక్షన్లలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జి బండ నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి పైళ్ల శేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ సిపి ఎం ఒకటి, సిపిఐ ఒకటి, బిఆర్ఎస్ పార్టీ 28 అభ్యర్థులను ప్రకటించారు. మిగతా వార్డులకు సంబంధించిన అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సీపీఎం, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సి.ఆర్.పి. వ్యూహంతో మండల సమాఖ్యలకు బలం

## విజయవంతమైన శిక్షణ కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీనియర్ సి.ఆర్.పి.) వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 17 మండల సమాఖ్యల్లో ఆర్థిక, పాలనా వ్యవస్థలకు గట్టి బలం చేకూరింది. జిల్లాలోని ఆరుగురు అనుభవజ్ఞులైన సీనియర్ సి.ఆర్.పిలను



మూడు బ్యాచ్‌లుగా విభజించి, ప్రతి మండల సమాఖ్యను రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనల సందర్భంగా సమాఖ్యల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, లోపాలను గుర్తించి, తగిన మార్గదర్శకాలు అందించారు. మండల సమాఖ్యలకు ఆర్థిక నిర్వహణ, బుక్ కీపింగ్, ఆడిట్ ప్రక్రియలు, పాలనా విధానాలు, ధరల నియంత్రణ, నిర్ణయాధికార వ్యవస్థలపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థికపారదర్శకత పెంపొందించడంతో పాటు, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం సెర్ప్ లక్ష్యాలకు అనుగుణంగా సాగింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా డి ఆర్ డి ఏ కార్యాలయంలో నిర్వహించిన డీబ్రీఫింగ్ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ,"సీనియర్ సి.ఆర్.పి. వ్యూహం ద్వారా మండల సమాఖ్యలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నా రు. జిల్లా సమాఖ్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల సమాఖ్యల పనితీరులో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తుందని జిల్లా యంత్రాంగం పేర్కొంది. రానున్న రోజుల్లో సమాఖ్యల ఆదాయ వృద్ధి, సభ్యుల భాగస్వామ్యం పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

# మెరుగైన ఫలితాల కోసం ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేయాలి

## తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాత వార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ



రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే వార్షిక పరీక్షలను సజావుగా, ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు, వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి. రమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# దారులన్నీ చిన్న మేడారం వైపే....

### వరాల తల్లులకు తీరొక్క మొక్కులు...

### కొలువుదీరిన నలుగురికి ప్రత్యేక పూజలు.....

### నేడు వన ప్రవేశంతో ముగియనున్న జాతర

*రాజాపేట, జనవరి 30 : ప్రభాతవార్త*

చిన్న మేడారం జన గుడారంగా మారిపోయింది. శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు దారులన్నీ చిన్న మేడారం వైపే సాగగా సుమారు లక్ష మంది భక్తులు మూడు రోజులపాటు దర్శనాలు చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెలపై సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజులు కొలువుదీరగా భర్త జనులు కోరిన కోర్కెలు తీరడంతో మొక్కులు చెల్లించుకుని మనస్ఫూర్తిగా పూజలు చేశారు. వడి బియ్యం కోడి మేకపోతు ఉయ్యాల మొక్కలు బండారి నిలువెత్తు బంగారం తలనీలాలు సమర్పణ భక్తులు చేశారు. పోలీసు బృందాలు బందోబస్తు చేపట్టగా పలు శాఖల అధికారులు జాతర వద్ద మకాం వేసి భక్తులకు సేవలు అందించారు. భక్తులకు కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా నిలిచే సమక్క సారలమ్మ వనదేవతల జన జాతర శుక్రవారం రాజాపేట మండలంలోని చిన్నమేడారంలో నాల్గన రోజు కన్నుల పండువగా కొనసాగింది. వనదేవతలు గద్దెలపై ఆగమనంతో భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికిపెద్ద ఎత్తున్న సమక్క సారలమ్మ గద్దెలను దర్శించుకొని సల్లంగా దీవించు తల్లీయని మనుసారా వేడుకున్నారు. వనదేవతల గద్దెల ప్రాగంణంలో భక్తుల కొలహాలంతో భక్తి భావంతో ఉప్పొంగిపోయింది. భక్తులు వనదేవతలకు మహిళలు వడిబియాలు, పసుపు, కుంకుమ, గాజులు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకొని తన్మయత్వం చెందారు. నేడు వనదేవతలకు తిరిగి వనప్రవేశంతో జన జాతర ముగియనుంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పాల్గొన్నారు. జాతర నిర్వాహక కమిటీ సభ్యులు చింతల సంపత్ అంజయ్య తదితరులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. 31వ తేదీ శనివారం తల్లి కూతుర్ల వనప్రవేశంతో జాతర మూయనుందని తెలిపారు. చల్లూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా తల్లులకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచి భీమ గాని రూపా బాల నరసయ్య ఉపసర్పంచి బొంత సుధాకర్ ఇతర నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.







## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించాలి-

### ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త :*

ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా దుర్గమ్మ ఆలయ ంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించగల సామర్థ్యం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకే ఉందని స్పష్టం చేశారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అదే విధంగా మున్సిపాలిటీల్లో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నామని తెలిపారు. ప్రధాన సమస్యల పరిష్కార దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. ప్రజా ప్రభుత్వ పాలన వచ్చిన తరువాతే పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణం జరిగిందని, త్వరలో నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేపడతామని చెప్పారు. వృద్ధులు, వికలాంగులకు మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతంలోనే పెన్షన్లు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. బహదూర్‌పేటను మళ్లీ గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్మశానవాటిక నిర్మాణం చేపడతామని, ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మల్లెల శ్రీకాంత్, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం-

### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

*ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త :*

ప్రతి పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం ఆలేరు



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 2005 లో సోనియా గాంధీ యూపీఏ చైర్మన్‌గా ఉన్న సమయంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పని లేక ఆకలితో బాధపడే పరిస్థితి లేకుండా ప్రతి పేదవారికి కనీసం 100 రోజుల పని గ్యారంటీ కల్పించడమే ఈ పథక లక్ష ్యమని తెలిపారు. ఈ పథకాన్ని పేరు మార్చడమే కాకుండా నిధులు తగ్గించి నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గడంతో వలసలు పెరుగుతున్నాయని, ఇది పేదల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఆదాని, అంబానీలకు న్ పెద్ద కార్పొరేట్ వర్గాలకు కోట్ల రూపాయల లాభాలు కల్పిస్తూ, పేదల పథకాలను కుదించడమే కేంద్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పారని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం సాధించాలంటే ఉపాధి హామీ పథకం బలోపేతం కావాలని, అందుకే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా ఈ అంశంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అన్ని కులాలు, మతాలు కలిసికట్టుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య, ఉప సర్పంచ్ పద్మశ్రీ శశిరేఖ సుదర్శన్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాంతి మధు, సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, పారు నంది భాస్కర్, అరె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు

*సూర్యాపేట టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:*

అహింస మార్గాన్ని ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఒక చెంప కొడితే రెండో చెంప చూపిం చమని అహింసా మార్గాన్ని ఎంచుకొని శాంతియుతంగా స్వాతంత్రాన్ని సంపాదించిన ఘనత మహాత్మా గాంధీకే దక్కుతుందన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ఆశయాలను సాధించడంలో నేటి యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్, కుంచపర్తి రాజశేఖర్, సహాయ కార్యదర్శులు తప్పీ అనిల్ కుమార్ , బచ్చు శ్రీనివాస్ సభ్యులు శ్రీరంగం రాము, వందనపు వెంకటేశ్వర్లు, దేవర శెట్టి సోమయ్య, మంచాల శ్రీనివాసు, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్ , నూనె యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య యాదవ్ పై అబద్ధాలు ప్రచారం చేస్తే సహించేది లేదు

**మునగాల, జనవరి 30, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలో జనవరి 28న నిర్వహించిన సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉత్తమ్ దంపతులు తమ పార్టీలోని బలహీన వర్గాలకు చెందిన దళిత కార్యకర్తలని అడ్డంపెట్టుకొని కర్ల రాజేష్ మృతికి కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ కారణమని దుష్ప్రచారానికి దిగుతూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తు న్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో ని స్థానిక పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో లబ్ధిపొందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరో చెప్పాలని సవాల్ విసిరారు, నాటి కోదాడ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందించామన్నారు, కోదాడకు చెందిన మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి గుండె ఆపరేషన్ కాగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారం అందించామని, ముస్కు శ్రీనివాసరెడ్డికి కుటుంబానికికళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయల చెక్కు అందించామని, కోదాడ మండల బలహీన వర్గాలకు చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది అర్జున్ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నది కూడా మల్లన్న అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే పార్టీలు, జెండాలు అనే తారతమ్యం లేకుండా ఐదు సంవత్సరాల కాలంలో మల్లన్న నియోజకవర్గం లో ప్రతి కుటుంబానికి రైతుబంధు, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, ఇలా కేసీఆర్ ప్రభుత్వం ద్వారా ఏదో ఒక రకంగా లబ్ధి జరిగేలాగా విశేషంగా కృషి చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ నేడు ఉత్తమ్ దంపతులు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి బలహీన వర్గాల నాయకుల్ని కార్యకర్తలను ఉసిగొలిపి అర్థంపర్థం లేని నిందారోపణలు చేస్తున్నారన్నారు, మునగాల మండలం తాడ్వాయి గ్రామంలోని ఒక దళిత కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త , ప్రస్తుత రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో అధికార పార్టీ మంత్రిఎమ్మెల్యే ఉత్తమ్ దంపతుల పేరు చెప్పుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడిన వ్యక్తితో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం విలేకరుల సమావేశం పెట్టి మల్లయ్య యాదవ్ పై అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు, ఇప్పటికైనా రాజేష్ మరణం పై ఉత్తమ్ దంపతులు మోనం విడాలని, రాజేష్ మరణం పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పారదర్శకంగా విచారణ జరిపించి, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనియెడల రానున్న కాలంలో కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ నాయకత్వంలో ప్రజా పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు, ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, మండల ఉపాధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం లింగయ్య , కాపర్తి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు నిర్మూలించాలని ర్యాలీ



**నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త :**

బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలని మండల తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలకై గ్రామంలో ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎంపీడీవో మల్సూర్ నాయక్ మాట్లాడుతూ చదువుకునే వయసులో వివాహాలు చేయరాదని తల్లిదండ్రులకు సూచించారు. ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యాధికారి హరినాథ్ మాట్లాడుతూ చిన్నతనంలో వివాహాలు చేస్తే అనారోగ్యానికి గురయ్య ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాదవి గోపినాథ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీనివాస్, చిల్లంచర్ల సత్యనారాయణ, గడ్డం మల్లేష్ యాదవ్, బెల్లంకొండ సత్యనారాయణ, గుండు విజయరామారావు, దాసరి శ్రీనివాస్, పల్లపు నాగేశ్వరరావు, కాసాని శివకృష్ణ, కొండా వెంకన్న, షేక్ జలీల్, కత్తి విజయ్, మోలాన, శ్రీరాముల శ్రీను, యలక సంజీవరెడ్డి, షేక్ జలాలుద్దీన్, కన్నీబోయిన కిషోర్, ఆర్ఐలు గోపాలరావు, మల్సూర్, జి పి ఓ కోటయ్య, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వాహకురాలు నోసిన లావణ్య, మండల జి పి ఓ లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతర జగమేలు తల్లిగా మారడం సంతోషకరం : మోత్కుపల్లి



**రాజాపేట జనవరి 30 ప్రభాతవార్త**

చిన్న మేడారం సమ్మక్క సారలమ్మలు జగమేలు తల్లులుగా కొలువుదీరడం సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే హయాంలో ప్రారంభించిన రెండు ఊళ్ళ జాతర నేడు జన జాతరగా మారడం నేను చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని రాష్ట్ర మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. శుక్రవారం రాజాపేట మండలంలోని చిన్న మేడారంలో జాతరను సందర్శించి వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు చిన్న మేడారంకు మోలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. చిన్న మేడారం కు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, వెంటనే పాలకులు రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వనదేవతల కరుణ కటాక్షాలు అందరిపై ఉండి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తల్లులను వేడుకున్నారు. ఆయన వెంట నాయకులు గిరెడ్డి ముకుందా రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, గుంటి మధుసూదన్ రెడ్డి, జూకంటి ప్రవీణ్ కుమార్, జల్ల బిక్షపతి గౌడ్, జస్వంత్, సీతాల వీరయ్య, కొండూరి స్వామి, మోత్కుపల్లి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు

**ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోమీరీ చెట్టి నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మోతే వెంకటమ్మ తిరుపతికి చెందిన అనుచరులు సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న నూతన సభ్యులకు పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, బూడిద సునీత, కొల్లూరి సునీత, కృష్ణమూర్తి, మోతే బాలకృష్ణ, చరణ్, గుండె బోయిన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పర్వం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం ముగిసింది. మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 108 మంది అభ్యర్థులు మొత్తం 135 నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నుంచి 61, బిఆర్ఎస్ నుంచి 40, బిజెపి నుంచి 11, బీఎస్పీ నుంచి 4, టిఆర్పి 1, స్వతంత్ర అభ్యర్థులు 18 మంది తమ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత్ లు బందోబస్తు నిర్వహించారు.

# పిట్టలగూడెంలో అయోడిన్ లోపాలపై అవగాహన



**గుర్రంపోడు, జనవరి 30, ప్రభాతవార్త:**

అయోడిన్ డెఫిషియన్సీ వలన కలిగే ఇబ్బందులు మరియు అయోడిన్ యొక్క ప్రాముఖ్యతను ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వెంకటేశ్వర్లు పిట్టలగూడెం పాఠశాల యందు అవగాహన కార్యక్రమం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అద్దంకి సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అయోడిన్ గుర్తించడానికి పరీక్షలు ఎలా చేయాలో వివరిస్తూ, గుడ్లు చేపలు ,పాలు, అయోడిన్ సాల్టులలో.. ఉంటుందని.. అయోడిన్ లోపించడం వలన జ్ఞాపకశక్తి, ఆలోచన శక్తి, తగ్గుతుందని థైరాయిడ్ సమస్యలు ఏర్పడతాయని గర్భిణీ స్త్రీలకు అయోడిన్ లోపిస్తే మరుగుజ్జు, పెరుగుదల లోపం గల పిల్లలు జన్మిస్తారని అదేవిధంగా వంటలో అయోడిన్ ఉప్పును వంట పూర్తయిన తర్వాత వేయాలని, మధ్యలో వేస్తే అయోడిన్ ఆవిరి అవుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. సైదయ్య, దస్తగిరి, అశోక్ రెడ్డి, సరిపల్లి శ్రీనివాసులు, రేఖ, కామలమ్మ ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం.....



**.. కోదాడ, జనవరి30, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం అభ్యర్థులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వివిధ పార్టీల అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీలుగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. గడువు ముగిసే సమయానికి నామపత్రాలు సమర్పించేందుకు అభ్యర్థులు పోటీ పడటంతో కార్యాలయ ఆవరణలో కోలాహలం నెలకొన్నది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేయగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# కోదాడలో 333 నామినేషన్లు దాఖలు....

**.... కోదాడ, జనవరి 30, ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు 333 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుక్రవారం తెలిపారు. అమ్ ఆద్మీ పార్టీ నుండి 7, బిఎస్పి నుండి 1, బిజెపి నుండి 28, సిపిఐ ఎం నుండి 3, కాంగ్రెస్ 152, టీఆర్ఎస్ నుండి 73, టిడిపి నుండి 4, ఇతర గుర్తింపు కలిగిన రాజకీయ పక్షాల నుండి 8, స్వతంత్ర అభ్యర్థులు 64 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి నామినేషన్ పత్రాల పరిశీలనా కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు.

# ఆలేరు 77 నామినేషన్లు స్వీకరణ.

**ఆలేరు, జనవరి 30,ప్రభాతవార్త:**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా. ఆలేరు మున్సిపల్ లో ఈనెల 28 బుధవారం నుండి, 30 శుక్రవారం వరకు 51 మంది అభ్యర్థుల నుంచి 77 నామినేషన్లు ఎన్నికల అధికారులు స్వీకరించారు. బిజెపి పార్టీ నుండి 19 బిఆర్ఎస్ పార్టీ నుండి 26, కాంగ్రెస్ 23, సిపిఐఎం 2, బిఎస్పి నుండి1, ఇతరులు( ఇండిపెండెంట్) నుండి 4 ఇతర గుర్తింపు పొందిన పార్టీ (తెలంగాణ రాజ్యాధికార పార్టీ) నుండి 2 నామినేషన్లు ఎన్నికల అధికారులు స్వీకరించారు.

# విహార యాత్రల పేరుతో విధులు డుమ్మా...!

**.....టీచర్ల బాధ్యతారాహిత్యం**

**...విద్యార్థుల భవిష్యత్ బలి చేసే చర్య**

**చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఘటన**

**....ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు.....**

**కలెక్టర్,విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు.....**

**...హెడ్మాస్టర్, ఉపాధ్యాలకు షాకాజ్ నోటీసులు జారీ**

**చింతపల్లి,జనవరి30,ప్రభాతవార్త:**

విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులు తమ బాధ్యతలను తుంగలో తొక్కి,విహార యాత్రల పేరుతో స్కూల్ విధులను నిరక్ష్యం చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని పలువురు పేర్కొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్‌మాస్టర్ సహా ఏడుగురు టీచర్లు అధికారుల అనుమతి లేకుండా,పని రోజుల్లో 40 మంది విద్యార్థులను విహార యాత్రకు తీసుకెళ్లడం జరిగింది.మిగిలిన స్కూల్ బాధ్యతలను రెగ్యులర్ టీచర్,పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్‌కు అప్పగించినా వారు కూడా సెలవులు తీసుకోవడంతో పాఠశాల పూర్తిగా అనాథ స్థితికి చేరుకుంది.ఇది విద్యార్థుల పట్ల ఘోరమైన బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు,ప్రభుత్వ విద్యా వ్యవస్థకు మచ్చ తెచ్చే చర్యగా భావించాలని గ్రామస్థులు ఈ తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,డీఈఓ భిక్షపతి,ఎంఈఓ అంజయ్యలకు వినతిపత్రం అందజేసి,టీచర్ల నిరక్ష్యాన్ని కఠినంగా ఎత్తి చూపారు. పాఠశాలలో మొత్తం 96 మంది విద్యార్థులు ఉండగా,40 మందిని అనుమతి



లేకుండా విహార యాత్రకు తీసుకెళ్లడం ఏమిటి? మిగిలిన విద్యార్థులను ఎవరు చూసుకుంటారు?“ అని గ్రామస్తులు ప్రశ్నించారు.ఏడుగురు టీచర్లు ఒకేసారి స్కూల్ వదిలి వెళ్లడం,సైన్స్ టీచర్ సెలవు పెట్టడంతో పాఠశాలను సీఆర్‌పీ,పార్ట్ టైమ్ స్టాఫ్‌కు అప్పగించడమంటే ఇది విద్యార్థుల భద్రత,విద్యకు తీవ్ర ముప్పుగా చూడాలని.మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 29 నుంచి ఏన్యువల్ ప్రాక్టీస్ టెస్ట్‌లు నిర్వహిస్తున్న సమయంలో ఈ నిరక్ష్యం జరగడం ఆశ్చర్యకరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.,విద్యార్థులు పరీక్షలకు హాజరు కాకపోవడం,,మధ్యాహ్న భోజనం వివరాలు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయకపోవడం టీచర్ల బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు వినతిపత్రంలో పలు కీలక ప్రశ్నలు లేవనెత్తారు.సైన్స్ టీచర్ సెలవులో ఉన్నప్పుడు పాఠశాల ఇంచార్జ్ ఎవరు? సెలవు అనుమతి ఎవరిది? ఇంచార్జ బాధ్యతలు ఎవరికి అప్పగించారు? విహారయాత్రకు డీఈఓ అనుమతి తీసుకున్నారా? ఒకేసారి ఏడుగురు టీచర్లకు ఎలా అనుమతి ఇచ్చారు? ఆ రోజుల్లో టీచర్ల అటెండెన్స్ పరిస్థితి ఏమిటి? అన్న అంశాలు తలెత్తాయి.విద్యార్థుల భవిష్యత్తును,ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు.హెడ్‌మాస్టర్,సంబంధిత టీచర్లపై సమగ్ర విచారణ జరిపి,కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్



చేశారు.అధికారులు ఇప్పుడైనా మేల్కొని,ఇలాంటి నిరక్ష్యాల్లకు అడ్డుకట్ట వేయాలని,లేకుంటే విద్యా వ్యవస్థ మరింత దిగజారుతుందన్నారు.విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని,ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు,మొత్తం వ్యవస్థలోని లోపాలను బయటపెట్టే సూచికగా భావించి అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

**హెడ్మాస్టర్,ఉపాధ్యాలకు షాకాజ్ నోటీసులు జారీ...**

తీదేడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు డిఇఓ బిక్షపతి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెంటనే విచారణకు ఆదేశించారు.దీంతో డిఇఓ బొల్లారం బిక్షపతి సూచనల మేరకు చింతపల్లి ఎంఈఓ నీరుడు అంజయ్య పాఠశాలకు వెళ్లి సమగ్ర విచారణ జరిపి నివేదికను అందజేశారు.నివేదిక మేరకు ఏడుగురు ఉపాధ్యాయులు బాధ్యతరాహిత్యంగా విధులకు డుమ్మా కొట్టారని నిర్ధారించుకున్న కలెక్టర్ చంద్రశేఖర్ సదరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించడంతో డిఇఓ బిక్షపతి నోటీసులు జారీ చేశారు.తీదేడు పాఠశాల హెచ్‌ఎం జి సురేందర్, ఉపాధ్యాయులు ఎర్ర విష్ణుకాంత,ఎర్ర శ్రీరాములు,పాల్వాయి వాసుదేవ రెడ్డి,ఎల్ రామ్ రెడ్డి, సిహెచ్ పద్మ, జి దేవకుమార్ లకు డిఇఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# నందికొండలో ముగిసిన నామినేషన్ల పర్వం

**. 12 వార్డులలో 95 నామినేషన్లు దాఖలు**

**. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడి**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ,జనవరి 30**

నందికొండ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొంది,మూడవ రోజైన శుక్రవారంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసేసరికి మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను 79 మంది అభ్యర్థులు మొత్తం 95 నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడించారు,ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా తరలివచ్చారు, కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం బిఆర్ఎస్ నుంచి 39,కాంగ్రెస్ నుంచి 30, బిజెపి నుంచి 11,జనసేన 03,స్వతంత్రులు 10,ఆప్ 01,సిపిఎం 01,మొత్తం 95 అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు,నందికొండ మున్సిపాలిటీకి రెండోసారి ఎన్నికలు జరుగుతుండటంతో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది గత ఎన్నికల కంటే ఈసారి అత్యధికంగా నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తోంది ఉదయం నుంచే అభ్యర్థులు తమ అనుచరులు, కార్యకర్తలతో భారీ ర్యాలీలు నిర్వహిస్తూ, సందడిలతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్లు సమర్పించారు, నామినేషన్ల పరిశీలించడానికి ఎన్నికల పరిశీలకులు నందికొండ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు,నామినేషన్ల స్వీకరణ తీరును,రిజిస్టర్లను తనిఖీ చేసి, వివరాలను కమిషనర్ అశోక్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ర్యాలీలకు, వాహనాలకు, మైక్, ప్రచార సామాగ్రి ముద్రణ అనుమతులలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టి నకళ్ల ప్రతులను భద్రపర్చుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల నోడల్, జోనల్ అధికారులతో సాధారణ పరిశీలకులు నర్సింహరెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతోకీలకమని, ఎక్కాడా ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా జాగ్రత్తగా



వ్యవహరించి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తితోపాటు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిన పిదప బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్‌కు, మెటిరీయల్ పంపిణీకి చేపట్టవలసిన చర్యలపై పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ తప్పని సరిగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, యం.సి.సి. బృందాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన



జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున యం.సి.సి. నోడల్ అధికారి దశలవారిగా నివేదికలను సమర్పించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘనపై ఏమైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమంతప్పకుండ అధికారులు, సిబ్బంది సమీక్షలు నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో తప్పని సరిగా వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా సాధారణ అబ్జర్వర్ ఎ.నర్సింహరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణలో నిర్వహించుటకు కృషి చేయాలని, ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులను ఎన్నికల నియమా వళి ప్రకారం నమోదుచేసే విధంగా చూడాలన్నారు. అలాగే అభ్యర్థులు రోజువారిగా ఖర్చు చేస్తున్న వివరాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అలాగే ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, నోడల్, జోనల్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్‌లో పొరపాట్లు దొర్లకుండా చుడాలన్నారు. పోలింగ్ మెటిరీయల్ పంపిణీ తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యయ(ఖర్చులు) పరిశీలకులు ఎస్.జయశ్రీ, జెడ్పీ సిఈఓ మాధురిషా, జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్‌రెడ్డి, రాధాకృష్ట, పిడి హౌసింగ్ కొదండరామ్, డిసిఓ మాతృనాయక్, ఎలక్షన్ పర్యవేక్షకులు, నోడల్, జోనల్, ఆర్.ఓ.లు,ఎ.ఆర్.ఓ.లు, పాల్గొన్నారు.

# స్టేషన్‌ను తనిఖీ చేసిన వైరా ఏసిపి ఎస్. సారంగపాణి

**తల్లాడ, జనవరి 30, ప్రభాతవార్త**



తల్లాడ పోలీస్‌స్టేషన్‌ను వైరా ఏసిపి ఎస్. సారంగపాణి తనిఖీ చేశారు. రెండు రోజుల క్రితం వైరా ఏసిపిగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా తల్లాడ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. రెండు దశాబ్దాల క్రితం తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన నేపథ్యంలో ఆనాటి స్మృతులను ఏసిపి వెంట ఉన్న సిఐ వెంకట ప్రసాద్, ప్రస్తుత ఎస్సై ఎన్. వెంకటకృష్ణతో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా స్టేషన్‌లో కేసుల విషయంతో పాటు నాయకుల ప్రభావం ఎస్సైను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. శాంతి భద్రతల విషయంలో రాజీ పడొద్దని ఎస్సైను కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది ఏసిపికు తొలిసారిగా వచ్చినందుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ గా వీరేష్.

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 15వ వార్డ్ నెంబర్ గా పేరాల వీరేష్ శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు 15వ వార్డు సభ్యులు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 15వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ గా లింగమల్లు

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 9వ వార్డ్ నెంబర్ గా కన్నెబోయిన లింగమల్లు శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు 9వ వార్డు సభ్యులు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 9వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## నీటి పారుదల ప్రణాళికల అభివృద్ధి కి ప్రజలు రైతులు సహకరించాలి

*నూతనకల్... జనవరి 30 ప్రభాతవార్త...*

నీటి వనరులపై కచ్చితమైన సమాచారం సేకరించి భవిష్యత్తులో నీటిపారుదల ప్రణాళికలు అభివృద్ధి విధాన నిర్ణయాలకు రైతులు ప్రజలు



సహకరించాలని ఉప సంచారకులు ఆర్థిక గణాంక శాఖ నందిని ఎల్ కిషన్ లు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి వనరుల గణాంక కార్యక్రమాలను వారు పరిశీలించి అనంతరం మాట్లాడుతూ బోరు బావులు ఉపరితల జల వనరులు చెరువులు కుంటలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకములు పూర్తిస్థాయిలో అధికారులు నమోదు చేయాలని వారికి సూచించారు మండలంలో వనరులు చెరువులు కుంటలు కాలువలు ట్యాంకులు వాటి సంఖ్య విస్తీర్ణం వినియోగం ప్రస్తుత స్థితి వంటి వివరాలను అధికారుల నుంచి అడిగి వివరాలు సేకరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు వి రామారావు తిరుమలేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ గా దానయ్య

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 5వ వార్డ్ నెంబర్ గా వంగాల దానయ్య శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు 5వ వార్డు సభ్యులు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 5వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తెలిపారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్

*నూతనకల్.. జనవరి 30 ప్రబాత వార్త..*



ఉచిత కంటి వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుగులోత్ కృష్ణనాయక్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బక్క హేమ్ల తండాలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వరంగల్లోని మల్లికార్జున హాస్పిటల్ వారిచే ఉచిత క్యాంప్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపుకు గ్రామస్తులు హాజరై ఉచిత కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు కంటి సమస్యలు ఉన్నవారు తమతో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ను తీసుకురావాలని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్విని చేసుకోవాలని కోరారు

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన వ్యయ పరిశీలకులు

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి



మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర వ్యాయాపరిశీలకు హైస్సేన్, జిల్లా నోడల్ అధికారి, వ్యయ పరిశీలకులు పి. ప్రవీణ్ పరిశీలించారు. వారితో మున్సిపల్ కమిషనర్ రిటర్నింగ్ అధికారి రాంచంద్రరావు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్ ఉన్నారు.

## ఫ్లెక్స్ ప్రింటింగ్ యజమానికి ఆర్థిక సాయం అందజేత

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*

తిరుమలగిరిలో సమతా ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రైస్ లో ఇటీవల జరి గిన షార్ట్ సర్క్యూట్తో ఆస్తినష్టం సంభవిం చింది. విషయం తెలుసుకున్న తెలంగాణ ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఖదీర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులి వెంకట్, కార్యవర్గ సభ్యుడు బండ కుమార్ బాధితుడైన సమతా ఫ్లెక్స్ యజమాని కిరణ్ కుమారుని కలుసుకుని మనోధైర్యాన్ని కల్పించి బాసటగా నిలిచేందుకు ముందుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్స్ ప్రింటింగ్ యూనిట్ల యజమానుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి ఆర్థిక సాయం అందించేందుకు విరాళాలు సేకరించారు. ఆ నగదు రూ. 3లక్షలను వనస్థలిపురం పనామా చౌరస్తా లోని అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో బాధితుడు కిరణ్ కుమార్ కు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరేశ్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల వేణుగోపాల్, కోశాధికారి ఖదీర్, సంయుక్త కోశాధికారి పలాస వాసు, రాష్ట్ర కార్యవర్గస



భ్యులు బండ కుమార్, కార్యనిర్వాహక కార్య దర్శి పులి వెంకట్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం సభ్యుడు క్రాంతి పాల్గొన్నారు.



## నామినేషన్ల చివరి రోజు భారీగా నమోదు.

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీలో నామినేషన్ లు చివరి రోజు కావడం తో



మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు అధిక సంఖ్య లో నామినేషన్ల వేశారు. నామినేషన్ సాయంత్రం ముగిసేటప్పటికీ 102 నామినేషన్లు దాఖలుకాగా, మొదటిరోజు 9, రెండవ రోజు 48 మూడవరోజు 102 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం 15 వార్డులకు ఇప్పటివరకు మొత్తం 160 నామినేషన్లు నమోదయ్యాయి. అధికారపక్షం కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మరియు బిజెపి ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలోకి దిగారు. అన్ని పార్టీల నుండి అభ్యర్థులే డమ్మీ నామినేషన్లు అధికంగా వేశారు.

## మొబైల్ యాప్ ద్వారా ముందుగా యూరియా బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి.

### మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు.

*సూర్యాపేట, జనవరి 30, ప్రభాతవార్త:*

వ్యవసాయ అవసరాల కోసం సరఫరా చేయబడే యూరియా ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానం ప్రకారం రైతులు మొబైల్ యాప్ ద్వారా ముందుగా యూరియా బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి. బుకింగ్ చేసిన రైతులకు మాత్రమే సమీపంలోని ఎరువుల దుకాణాల ద్వారా యూరియా అందజేయబడుతుంది. దీనిలో భాగంగా చివ్వెంల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే విధానం గురించి మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ సూర్యాపేట జిల్లాలో తేది 28012026 నుండి రైతులకు యూరియా అమ్మకాలు ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ రైతు సమైక స్మార్ట్ ఫోన్ నుండి బుక్ చేసుకోవచ్చు. ఈ యొక్క ఫెర్టిలైజర్ బుకింగ్ గురించి రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదికలలో మరియు గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. బుక్ చేసుకునే విధానం ప్రభుత్వ వ్యవసాయ శాఖ యాప్‌ను ఇన్స్టాల్ చేసి, యాప్ ఓపెన్ చేసి రైతు మొబైల్ నంబర్ నమోదు చేయాలి , మొబైల్ నంబర్ నమోదు చేసాక జిల్లా సెలక్ట్ చేయాలి ,తరువాత సెండ్ ఓ టీ పీ క్లిక్ చేసి , ఫోన్‌కు వచ్చిన ఎంటర్ చేయాలి. ఇదే నంబర్ మీ పట్టదార్ పాసుబుక్‌తో లింక్ అయి ఉండాలి. రైతు భరోసా వెబ్‌సైట్‌లో నమోదు చేసిన మొబైల్ నంబర్నే ఉపయోగించాలి. ఒకవేళ మీ మొబైల్ నంబర్ మార్చుకోవాలంటే, రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి గారి ఏ ఈ ఓ వద్ద మార్చుకోవచ్చు. స్టెప్ 1.పంట వివరముల నమోదు ఓటిపి ఎంటర్ చేసాక స్టెప్ 1 లో భాగంగా రైతు పట్టదార్ పాసుబుక్ ని సెలక్ట్ చేసి, వేసిన పంటవివరములను, వరి, పత్తిమొక్కజొన్న ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో నమోదు చేయాలి . దీని ఆధారంగా యూరియా అర్హత (బస్తాల సంఖ్య) చూపిస్తుందిస్టెప్ 2: యూరియా బుకింగ్ భూమి విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా యూరియా బుకింగ్ చెసుకొవాలి.1 ఎకరం వరకు 1విడత ,3 ఎకరాల వరకు ,2 విడతలు,5 ఎకరాల వరకు ,3 విడతలు,5 ఎకరాలకు పైగా – 4 విడతల లో యూరియా బుకింగ్ చేసుకోవాలి .మొదట మండలం ,తరువాత యూరియా బస్తాలు అందుబాటులో ఉన్న ఎరువుల దుకాణం ఎంచుకోవాలి . యూరియా బస్తాల సంఖ్యా ఎంటర్ చేసి బుకింగ్ కన్ఫర్మేషన్ చేయాలి. బుకింగ్ పూర్తయిన తర్వాత యాప్ నోటిఫికేషన్ వస్తుంది, అందులోబుకింగ్ నంబర్ ,దుకాణం పేరు, గడువు సాధారణంగా 24 గంటలుఉంటాయి. బుకింగ్ చేసుకున్న 24 గంటల్లోపే ఎరువుల దుకాణానికి వెళ్లి యూరియా బస్తాలు తీసుకోవాలి .24 గంటల్లో తీసుకోకపోతే బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దు అవసరమైతే మళ్లీ కొత్తగా బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియా తీసుకున్న తర్వాత రెండోసారి బుక్ చేసుకోవాడానికి 15 రోజుల వ్యవధి ఉంటుంది అని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సిబ్బంది ,రైతులు రైతులు ధరావత్ సాగర్, బికారు, ప్రభాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి కాంతుల్లో కళ్యాణానికి ముస్తాబు అవుతున్న అర్వపల్లి ఆలయం

జాజిరెడ్డిగూడెం, జనవరి 30 (ప్రభాత వార్త):
తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన అర్వపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల సందడి మధ్య భక్తి కాంతులతో వెలుగుబడుతోంది. జనవరి 28న ప్రారంభమైన



ఉత్సవాలు వేదఘోషలు, మంగళవాయిద్యాలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంగా మార్చాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం జరగనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. దాతల సహకారంతో కొత్త మండపం, మరుగు దొడ్ల సదుపాయాలు సిద్ధం చేయబడ్డాయి. యోగానంద నరసింహుడి కళ్యాణ దర్శనం లభిస్తే "జన్మకోటి పుణ్యం" లభిస్తుందన్న నమ్మకంతో భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. కళ్యాణోత్సవానంతరం అత్యంత విశిష్టత కలిగిన రాథోత్సవం ఫిబ్రవరి 3వ తేదీ ఘనంగా జరగనుండటంతో భక్తుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. విద్యుద్దీపాలతో మెరిసే ఆలయ ప్రాంగణం మహోత్సవాల వైభవాన్ని మరింత అందంగా ప్రతిబింబిస్తోంది.

# గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

## శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు

సూర్యాపేట టౌన్, జనవరి 30, (ప్రభాతవార్త):
అహింస మార్గాన్ని ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహాత్ముడు మహాత్మా గాంధీ అని శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి




సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. ఒక చెంప కొడితే రెండో చెంప చూపించమని అహింసా మార్గాన్ని ఎంచుకొని శాంతియుతంగా స్వాతంత్రాన్ని సంపాదించిన ఘనత మహాత్మా గాంధీకే దక్కుతుందన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ఆయన ఆశయాలను సాధించడంలో నేటి యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్, కుంచపర్తి రాజశేఖర్, సహాయ కార్యదర్శులు తప్పే అనిల్ కుమార్, బచ్చు శ్రీనివాస్ సభ్యులు శ్రీరంగం రాము, వందనపు వెంకటేశ్వర్లు, దేవర శెట్టి సోమయ్య, మంచాల శ్రీనివాసు, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్, నూనే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

చండ్రుగొండ (ప్రభాతవార్త
పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నమ్మదగిన సమాచారం మేరకు బెండలపాడు గ్రామ శివారులో కొంతమంది పేకాటాడుతున్నట్లు వచ్చిన సమాచారంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో పేకాటా ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రూ 10,260 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# సూర్యాపేట ప్రజలు అభివృద్ధిని కోరుకుంటారు

## గత పదేళ్ల అభివృద్ధికి ప్రజలు ఓటేస్తారు

## 48 వార్డుల్లో బిఆర్ఎస్ను గెలిపిస్తారు

సూర్యాపేట టౌన్, జనవరి 30, (ప్రభాతవార్త):
జిల్లా కేంద్రంలో 34, 36 వార్డులకు నామినేషన్లు దాఖలు చేసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు పట్టణ ప్రజలు శాంతిని అభివృద్ధిని కోరుకుంటారని గత పదేళ్ల కాలంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఓటేసి పట్టణంలోని 48 వార్డుల్లో బిఆర్ఎస్ను గెలిపిస్తారని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు అన్నారు సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 34వ వార్డు నుంచి గండూరి ప్రకాష్, 36వ వార్డు నుంచి గండూరి ప్రవల్లికలు తమ నామినేషన్



పత్రాలను సమర్పించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2014లో 11వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన తాము ఐదేళ్ల చైర్మన్గా ఉండి సూర్యాపేటను అభివృద్ధి చేయడంతో పాటు స్వచ్ఛభారత్లో అనేక అవార్డులు సాధించామన్నారు... 2020లో కౌన్సిలర్ గా 36వ వార్డు నుంచి బరిలో నిలిచి గెలిచామన్నారు. ..ప్రస్తుతం తిరిగి 2026 లో 34, 36వ వార్డుల నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్థులుగా తాము బరిలో నిలుస్తున్నామని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపాలిటీ అని 48 వార్డుల్లో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీమంత్రి జగదీష్ రెడ్డిలు చేసిన అభివృద్ధి 2014కు ముందు ఎలా ఉంది తరువాత ఎలా ఉంది అనేది ప్రజలు గ్రహించాలన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు శాంతిని అభివృద్ధిని కోరుకుంటారని వారే ఓటేసి టిఆర్ఎస్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. 34, 36 వార్డుల ప్రజలకు తాము కుటుంబ సభ్యులుగా ఉండి సేవ చేస్తామని ఆయా వార్డుల ప్రజలు తమను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# అక్రమ రవాణాలపై పోలీసుల పోలీసుల ఉక్కు పాదం

## ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

ముదిగొండ (ప్రభాతవార్త.
ముదిగొండ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 06:00 గంటలకు పెట్రోలింగ్లో భాగంగా న్యూ లక్ష్మీపురం సమీపంలో గస్తీ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను గుర్తించారు. గంధసిరి గ్రామానికి చెందిన పందిరి విజయరావుకు చెందిన ఇసుక ట్రాక్టర్ను పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్కు తరలింపు

ముదిగొండ (ప్రభాతవార్త.
ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని పోక్సో కేసులో శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు 26.01.2026 తేదీన నమోదు అయినట్లు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం, మైనర్ బాలిక కాలేజీ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో నిందితుడు ఆమెను వెంటాడుతూ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చేయి పట్టుకొని బలవంతం చేయబోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజరుపరిచిన పోలీసులు, జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు. బాలికలపై జరిగే అకృత్యాల విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ముదిగొండ సీఐ మురళి తెలిపారు.

# వ్యవసాయ కళాశాలలో బోధనేతర సిబ్బందికి క్రీడాపోటీలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త):





స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం మూడు రోజుల పాటు జరగనున్న బోధనేతర సిబ్బందికి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ చల్లా వేణుగోపాలరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయం అభివ ద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైందని వారికి కావల్సిన మౌలిక వసతులను కల్పించడానికి నిరంతరం క పిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 5జోన్స్ కంటిజెంట్స్ పాల్గొనగా వ్యవసాయ విద్యాలయం బోధన, బోధనేతర సిబ్బందిపాల్గొన్నారు.

# ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ

వైరా టౌన్ జనవరి 30 (ప్రభాతవార్త)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రముఖ వైద్యురాలు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాప చంద్రకళ నామినేషన్ సమర్పించారు అభిమానులు హాజరైతమమద్దతును తెలియజేశారు. వైద్యురాలిగా లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ పొందిన కాపా మురళీకృష్ణ దంపతులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. క్లబ్బు ద్వారా అనేక సేవలందిస్తూ మురళీకృష్ణ దంపతులు ప్రజల సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే సేవ మార్గం, ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలగగలగడం వారికిబలంగా మారాయి. పార్టీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి అవసరమైన పనులను ముందుకు తీసుకెళ్లే సామర్థం వారి కి ఉందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్రపోషించడానికి సిద్ధమయ్యారు. .వార్డు లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పని చేస్తానని వారు స్పష్టం చేస్తూ వస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, సమిష్టి అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నవారి నాయకత్వం విజయపథంలో దూసుకుపోతుందనే అభిప్రాయం 6వ వార్డు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఈ నామినేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కంటి హస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు భాషా వికాసంలో వివిధ వైఖరులు" అనే అంశంపై జాతీయ సదస్సు

### తెలుగు భాషను బతికించుకోవాలి వక్తలు పిలుపు

**నల్గొండ టౌన్ జనవరి 30, ప్రభాతవార్త:** తెలుగు భాషను బతికించుకోవాలని నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఖితెలుగు భాషా వికాసంలో వివిధ వైఖరులుఖి అనే అంశం పై జరిగిన జాతీయ సదస్సులో సాహితీ వేత్తలు ఆకాంక్షించారు. ఈ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు భాష రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యానికి గురవుతుందని, ప్రైవేటు విద్యావ్యవస్థ వల్ల తెలుగు మీడియం లేకుండా పోయిందని అన్నారు. మాతృభాషలో చదవడం ద్వారా నైతిక విలువలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయని, ఇకనైనా ప్రభుత్వాలు తెలుగు భాష రక్షణకు పూనుకోవాలన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రముఖ చరిత్రకారులు డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ భాష చాలా విశిష్టమైనదని, కేవలం ప్రామాణిక భాష రక్షణ వలన తెలుగు భాష బతకదని, తెలంగాణ పదజాలాన్ని రక్షిస్తేనే తెలుగుకు ఉనికి ఉంటుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం మాట్లాడుతూ భాష భావజాలానికి ఒక వాహిక అన్నారు. మాట్లాడే భాష పుస్తక భాషగా మారాలని, మాట్లాడడం, రాయడం వంటి నైపుణ్యాలుంటేనే యువతకు ఉపాధి అవకాశాలున్నాయని దానికోసం విద్యార్థులు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. కీలకోపన్యాసం చేసిన ఆచార్య రెడ్డి శ్యామల మాట్లాడుతూ.. మారుతున్న భాషను అందిపుచ్చుకొని భాషను కాపాడాలని అన్నారు. యుగాలుగా భాషా పరిణామన్ని వివరించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డా. పి. విజయ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు భాష ఏంతో మధురమైందని భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సాంకేతిక సదస్సుకు అధ్యక్షత వహించిన తెలంగాణ విశ్వవిద్యాలయం డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య కె. లావణ్య మాట్లాడుతూ నిఘంటు కోశ నిర్మాణం వల్ల భాష బతుకుతుందని అన్నారు. ఈ సదస్సులో డా. ఎస్. రఘు, డా. తండు కృష్ణ కౌండిన్య, డా. దీపిక, డా. మామిడాల రమేష్ బాబు, డా. బకరం నర్సింహా, డా. ఎం. ఆనంద్, డా. నర్రా లవేందర్ రెడ్డి, తదితరులు తెలుగు భాషలోని వివిధ వైఖరులను వివరించారు. సమాపనోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న



కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ తెలుగు ఉద్యోగావకాశాలను, ఆత్మగౌరవాన్ని కల్పిస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. బెల్లి యాదయ్య మాట్లాడుతూ పల్లెను, పల్లె భాషను రక్షించుకోవాలని అన్నారు. అనేక పల్లె పదాలను పాడి వినిపించారు. ప్రముఖకవి, విమర్శకులు డా. పగడాల నాగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్ర భాష వ్యత్యాశాన్ని అనేక ఉదాహరణలతో వివిరించి సభను అలరించారు. తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షులు డా. సంగి రమేష్ మాట్లాడుతూ.. తెలుగు భాష వెలగాలంటే ప్రతి తెలుగు వాడు దాని అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, వైస్ ప్రిన్సిపాళ్లు డా. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణఅధికారి డా. ముని స్వామి, విద్యాత్మిక సమన్వయ కర్త బత్తిని నాగరాజు, డా. అనిల్ బొజ్జ, డా. ఎ. మల్లేశం, డా. అనిల్ అబ్రహం, డా. జ్యోత్స్న, డా. మహేశ్వరి, తెలుగు, హిందీ, ఉర్దూ విభాగాల అధ్యాపకులుడిగ్రీ, పి.జి. విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం

### గజ వాహనంపై ఊరేగింపు మేళ తాళాలతో....
### భక్తి పారవశ్యంతో ముగిసిన చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు



**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త జనవరి 30** దక్షిణ కాశీగా భక్తుల కొంగు బంగారంగా వీరాజీలుతున్న మూడు గుండ్ల ముక్కంటి నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శుక్రవారం గజవాహనంపై చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో స్వామివారి అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగిసాయి ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామి అమ్మవారి ప్రత్యేకమైన వాహనంలో విద్యుత్ దీపాలతో మేడ తాళాలతో భక్తుల భక్తి పారవశ్యంతో భక్తుల వివిధ రకాల వేషధారణల మధ్య కన్నుల విందుగా ఊరేగింపు కొనసాగింది. అంతకుముందు ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, స్థానిక గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది స్థానికులతో ఊరేగింపును ఘనంగా ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునిపెన్నడు లేని విధంగా నూతన రీతిలో స్వామివారి ఊరేగింపుకు ఇంత భారీ ఏర్పాట్లు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఊరేగింపు కొనసాగినంతసేపు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. లక్షలాది మంది ప్రజలు చెరువుగట్టుకు విచ్చేస్తున్న సందర్భంలో స్వామి అమ్మవార్లను తనివి తీర దర్శించుకోలేని ప్రజలకు వారి స్వయంగా తమ వీధులలో దర్శనమిచ్చి తరింప చేశారని పులకించి పోయారు గ్రామస్తులు. గజ వాహనంపై వేంచేసి ఉన్న స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంతో ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని



స్మరించుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం అమ్మవారిని గట్టు కింద పార్వతి దేవి ఆలయంలో ప్రవేశింపజేసి, స్వామివారిని గుట్టపైకి తీసుకువెళ్లడం అనాదిగా వస్తున్న ఆచారం. భోగి పండుగ నుండి వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు వరకు మాత్రమే స్వామి అమ్మవార్లు గుట్టపై కలిసి దర్శనమిస్తారని, మరెక్కడా లేనివిధంగా రథసప్తమి రోజు స్వామివారి కల్యాణం జరగడం అత్యంత విశేషమని, ఇంతటి ప్రాముఖ్యత విశేషాలు కలిగినటు వంటి చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరికీ తప్పక లభించాలని ఆలయ అర్చకులు, కార్య నిర్వహణ అధికారి కోరుకున్నారు. ఉత్సవాల నిర్వహణకు సహాయ సహకారాలు అందించినటువంటి జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, గ్రామపంచాయతీల సిబ్బందికి, పాత్రికేయులకు, భక్తులకు, వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించిన వారందరికీ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు.

## నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30** మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన నరసింహ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్య యాదవ్,గ్రామ సర్పంచ్ దాసరి మల్లేష్, ఉపసర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పోరాట సమితి బలపరిచిన అభ్యర్థులు

**చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజా పోరాట సమితి బలపరచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు గా ఒకటో వార్డు నాగిళ్ల యాదయ్య, రెండో వార్డ్ ఎడ్ల పద్మ మహాలింగం యాదవ్, 3 వార్డు గాదే ఉమారాణి శ్రీహరి, ఏడవ వార్డు జోగు పర్వతమ్మ, ఎనిమిదవ వార్డు మహమ్మద్ ముక్తార్ షికూర్ 9వ వార్డు గాదే ఎల్లయ్య 11వ వార్డు దుబ్బ భాగ్యమ్మ ముదిరాజ్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి తెలిపారు.

# సత్యం, అహింసలను పాటించడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంజియూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ మహత్తర జీవితం మరియు ఆదర్శాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత. సత్యం, అహింస, నైతిక విలువలు అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు గాంధీజీ. గాంధీ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు ఆయన ఒక జీవన విధానం,స్వీయ క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక సమానత్వం పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి కూడా మార్గదర్శకం. విద్య అనేది కేవలం జ్ఞానం పొందడం మాత్రమే కాదు, మంచి మనిషిగా మారడమే అన్న ఆయన సందేశం విశ్వవిద్యాలయాల వంటి విద్యా సంస్థలకు అత్యంత ప్రాసంగికమైనది. నేటి కాలంలో పెరుగుతున్న అసహనం, హింస, స్వార్థం మధ్య గాంధీ గారి ఆలోచనలు మరింత అవసరంగా మారాయి. మన ఆలోచనల్లో, మాటల్లో, కార్యాచరణలో సత్యం మరియు అహింసను పాటించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది. ఈ సందర్భంగా, విద్యార్థులంతా గాంధీ గారి ఆదర్శాలను తమ జీవితాల్లో అమలు చేస్తూ, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు, సిబ్బంది కూడా ఆయన బోధనల నుంచి ప్రేరణ పొందుతూ విద్యా రంగంలో ఉత్తమ సేవలు అందించాలని కోరారు. మహాత్మా గాంధీ గారి స్మృతికి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడిచే శక్తి మనందరికీ కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి,ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అంజిరెడ్డి, యుసిసిబిఎం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ శేఖర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ షరీఫ్, డాక్టర్ కిరణ్మయి, రమేష్ నాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులర్పించిన నాయకులు



***నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30*** మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన నరసింహ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని జీవిగూడెం గ్రామ సర్పంచ్ చింత అనిల్ మాతృమూర్తి చింత పద్మ అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నార్కట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్,చెరువు గట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, జిల్లా పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి,నాయకులు గడుసు శశిధర్ రెడ్డి,తిరుగుడు నగేష్, జీడిమెట్ల చలపతి రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, సామ అంజిరెడ్డి,మాడుగుల యాదగిరిరావు,మారం కొండల్ రెడ్డి,దాసరి శివరాజు, మేక రమేష్ రెడ్డి,మేక రవి, తిరుగుడు రవి,తిరుగుడు శివరాజు,ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## కనకదుర్గా దేవికి కుంకుమార్చన

ఆత్మకూర్ ఎం జనవరి 30 ప్రభాతవార్త.



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కనక దుర్గాదేవి వారోత్సవాలు సందర్భంగా రెండో రోజు అమ్మవారికి కుంకుమార్చన వేదపండితులతో నిర్వహించారు అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్. మాజీ జెడ్పిటిసి పి పూర్ణచంద్ర రాజు హేమలత, మచ్చ గిరి, ఆలయ పంతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ దేవేందర్ రెడ్డి ఆశయలను కొనసాగిద్దాం

సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త:** కామ్రేడ్ దేవేందర్ రెడ్డి



బాంబినో ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూ కార్మికుల సమస్యలపై ఎనలేని కృషి చేశారని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం సిఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో హాజరైన చంద్రారెడ్డి మాట్లాడుతూ వారు భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయడం ద్వారానే నిజమైన నివాళులు అర్పించినవాళ్ళం అవుతామని అన్నారు. దోపిడీకి గురి అయ్యే కార్మికులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్, పొట్ట యాదమ్మ నాయకులు ఓవల్దాస్ సతీష్, బండారు శ్రవణ్, బాలబోయిన జంగయ్య, సయ్యద్ ఉమర్, మేకల బాబు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు బిఆర్ఎస్ ఏ ఫామ్ అందించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ను మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, ఆలేరు ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు సంబంధించిన ఏఫారాలను అధికారికంగా అందజేశారు.



రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియలో భాగంగానే ఈ ఏఫారాలు సమర్పించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల దాఖలు, ఉప సంహరణ తదితర అంశాలపై కలెక్టర్‌తో స్వల్పంగా చర్చించినట్లు సమా చారం. ఈ సందర్భంగా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంత రావు హామీ ఇచ్చినట్లు తెలిసింది. అలాగే ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా పాటించాలని రాజకీయ పార్టీలకు సూచించి నట్లు సమాచారం. ఏఫారం సమర్పణతో ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ ఎన్నికల కార్యకలాపాలు మరింత ఊపందు కున్నాయి. పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొనగా, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

## ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికల విధుల పట్ల ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎన్నికల విధులకు డ్యూటీలు వేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధుల్లో చేరాలని, ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. పోలింగ్ సామగ్రిని పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సులను ఒకటికి రెండు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం, సీల్ వేయడం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యత కలవని, అందులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పాక్షికంగా సాగాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి, ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కాంగ్రెస్ అభ్యర్థులతో భారీ నామినేషన్ ర్యాలీ

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని మద్దతు





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సంద్రోహంతో సాగిన ర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి నడిచి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాల సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉంటుందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, అదే విధంగా మున్సిపాలిటీల అభివృద్ధికి కూడా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన విధానంతో పనిచేస్తోందని వివరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో యాదగిరిగుట్ట పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు

బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలోని చిన్న రావులపల్లి రెవెన్యూ పరిధిలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 104లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో ఒక ఎకరాన్ని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ అధికారులు సంబంధిత భూమిని విద్యుత్ శాఖ ఏఈకి అధికారికంగా అప్పగించారు. త్వరలోనే గ్రామం పేరున 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన కొలతలను అధికారులు ఇప్పటికే చేపట్టారు. శుక్రవారం అధికారులు స్థలాన్ని పరిశీలించి, సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మనోహర్, జిపిఓ ప్రభాకర్, సర్పంచ్ కొమిరి శ్రీకాంత్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, నాయకులు అంబటి సుభాష్ రెడ్డి, లైన్‌మెన్ స్వామి, వార్డు సభ్యుడు సారాజి కొండల్, సోమారపు చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం ఆధీనం లోని పాత గుట్ట లో జరుగు బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి అమ్మ వాళ్ళ తిరు కళ్యాణ మహోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. కళ్యాణ మండపనికి చుట్టూ విద్యుద్దీపాలు అలంకరణ కళ్యాణానికి విచ్చేసే భక్తులకు వీఐపీలకు, సామాన్య భక్తులకు ప్రత్యేకమైనటువంటి గ్యాలరీలను ఏర్పాటు చే శారు. స్వామి అమ్మవాళ్ళ కళ్యాణాల్లో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఇటువంటి అవాంఛన్య సంఘటన జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.



## ఆదరించండి అభివృద్ధి చేస్తా

**మిర్యాలగూడ, జనవరి 31 ప్రభాతవార్త**



ఆదరించండి అభివృద్ధి చేస్తానని పట్టణంలోని 4వ వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థి చిమట వెంకటరామయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న ఆయన, స్థానిక నాయకులు దారం మల్లేష్, చిమట శ్రీనివాస్, చల్ల వెంకన్న, పచ్చిపాల సైదులు, వెంకన్న, చల్ల లింగయ్య యాదవ్ లతో కలిసి ర్యాలీ గా వెళ్లి నామినేషన్ సమర్పించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ శ్రీవాణి**



**మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతావార్త** స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగాణంలో శుక్రవారం జరిగిన 37 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్స వాలా ముగింపు సభలో డిప్యూటీ రవాణాకమీషనర్ యన్ శ్రీవాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు రోడ్డు భద్రత నియమాలను నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు ఈ సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన వారికీ బహుమతులను అందచేశారు తోలుత జ్యోతి ప్రజ్వలన ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమాలలో శ్రీనివాసరావు జయప్రకాశ్ రెడ్డి లావణ్య జిలాని తో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్మికులు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు

## రామలింగస్వామి అనుగ్రహం అందరికీ ఉండాలి

**మాజీ చైర్మన్ రేగట్టె**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జునెడ్డి సతీసమేతంగా, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు వేదాశీస్సు లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే చెరువుగట్టు దేవస్థానం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, చౌడంపల్లి సర్పంచ్ నర్సి రెడ్డి రేగట్టే మహేందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు కొత్త నరసింహ యాదవ్, శేఖర్ రెడ్డి, సతీష్, గూడలింగస్వామి, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నడింపల్లి శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు చీర రమేష్, కడగంచి మంజుల శంకర్, దాసోజు బిందుకోటి, చీర యాదయ్య, దయ్యాల మల్లయ్య, దెందే లింగయ్య, చీర వెంకన్న, మోటే లక్ష్మణ్, మేడి శంకర్, గాదె లింగయ్య, వల్లూరి నరసింహ, గంధ మల్ల ఎల్లయ్య, మల్గ శివ, చీర శంకర్, కప్పల లింగస్వామి, దయ్యాల స్వామి, వల్లూరి చందు, మిర్యాల రమేష్, గబ్బర్, ఎల్ఐసి శంకర్, మర్రి శివ, మందుల ఈశ్వర్, బొబ్బిలి వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ చివరి రోజు భారీగా నామినేషన్లు

**28 వార్డులలో 293 నామినేషన్లు**

**నేడు నామినేషన్ల పరిశీలన**

**ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ**





**హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాత వార్త :** ఫిబ్రవరి 11న జరిగే మున్సి పల్ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం పట్టణం లో ఉన్న మొత్తం 28 వార్డుల లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్య ర్థులు భారీగా నామినేషన్లు వేశారు. నామినేషన్ కు చివరి రోజు కావడంతో వివిధ పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న కౌన్సి ల ర్ అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భారీగా నామినేషన్లు వేశారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీల నుంచి టికెట్ ఆశించే అభ్యర్థు లు బీ ఫామ్ ఇస్తారో ఎవరో అనే అనుమానంతో రెండు, మూడు చోట్ల వార్డుల వారీగా నామినేష న్లు దాఖలు చేశారు. మున్సి పా లిటీలోని మొత్తం 28 వార్డుల గాను గురువారం మొత్తం గా 67 నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం 28 వార్డుల లో ఆశావాహులు 293 నామినేషన్ లు వేయడం జరిగింది. మొత్తంగా 28 వార్డులలో నామినేషన్ల చివరి రోజు వరకు 360 నామినేషన్లు వచ్చాయి. ప్రధాన అధికార పార్టీ అయినా కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది టికెట్లు ఆశిస్తూ భారీగా నామినే షన్లు వేశారు. పట్టణంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య పెద్ద ఎత్తున ఉండటంతో ఏ అభ్యర్థికి బి ఫాం ఇవ్వాలి అనే పరిస్థితి ఉంది. కాగా నామినేషన్ల పరువు ముగిసిన శనివారం నామి నేషన్లను పరిశీలించడం జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 చివరి తేదీ గా ఎన్నికల అధికారులు నిర్ణయించా రు. మున్సి పల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న నిర్వహిస్తా రు. అలాగే 13వ తేదీన మున్సి పల్ ఎన్నికల కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని సూర్యాపేటలో నిర్వహిస్తా రు.

## మెరుగైన ఫలితాల కోసం ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేయాలి

**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య**




**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాత వార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రిన్సి పాల్స్, లెక్చరర్లు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సి పాల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే వార్షిక పరీక్షలను సజావుగా, ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు, వచ్చే విద్యా సంవత్స రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రిన్సి పాల్స్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి. రమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సి పాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలుని సేవలో దాతలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 30**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో అత్యంత పురాతనమైనటువంటి మహిమాన్వితమైన శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ స్వామివారి సేవ చేస్తున్న దాతల దాతృత్వం అందరికీ ఆదర్శవంతమని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ అన్నారు. వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయానికి పట్టణ కేంద్రానికి చెందిన కర్నాటి శ్రీనివాస్ రమాదేవి దంపతులు వారి తండ్రి కర్నాటి లింగయ్య జ్ఞాపకార్థం పల్లకిని అందించగా, దాచేపల్లి రవీందర్ శ్రీదేవి దంపతులు కుర్చీలను అందజేశారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి సంకల్పం చేసినప్పటి నుంచి వివిధ రూపాలలో దాతలు తమ దాతృత్వాన్ని అందిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఆలయ చైర్మన్. ఈ సందర్భంగా దాతలకు ఆలయ చైర్మన్ ప్రధాన అర్చకులు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు వేదాశీస్సు లు అందజేశారు.

## మేడారం మహా జాతరలో ఎస్ బీ ఐ సేవలు

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త.**



మహా జాతర మేడారంలో ఎస్బిఐ వారి ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాకింగ్ ప్రయోజనాలు, సైబర్ మోసాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు, మోసపూరితమైన ఫోన్ కాల్స్, మెయిల్స్, లింకులు ఓపెన్ చేసి తమ ఖాతాల్లో డబ్బులు ఖాళీ చేసుకోవద్దని, ఒక్క డబ్బులు కట్ అయిపోతే ఎలా ఫిర్యాదు చేయాలి అని అంశాలపై కళారూపాల ద్వారా ప్రజలకు వివరించారు, మేడారం జాతరలో ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్, వాసవి సేవా సంస్థ, రెడ్ క్రాస్, తదితర స్వచ్ఛంద సంస్థలు వారి పరిధిలో త్రాగు నీరు, ఆల్పాహారం, మాస్కులు, భక్తులకు అందిస్తూ తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు, ఈ జాతరలో ప్రత్యేకంగా అతిథుల కోసం టెంట్ సిటీని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు, టెంట్ సిటీ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది, మహా జాతరలో విధులు నిర్వ హించడానికి వచ్చిన వివిధ స్థాయి ఉద్యోగులకు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో ప్రత్యేక వసతి భోజనం బ్రేక్ ఫాస్ట్ డిన్నర్ ఏర్పాటు చేసి షిఫ్ట్ ల వారీగా ఉద్యోగులను వారికి కేటాయించిన ప్రదేశాలకు పంపడం జరుగు తుంది, ఈరోజు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కోసం భక్తులు పోటేత్తే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా అధికారులు అంచనా ప్రకారం ఏర్పాట్లు చేశారు,